ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 29, జులై 2026 16 పేజీలు





# మంగళిగుట్ట ఇసుక నిల్వలపై అధికారుల మౌనమా...?

**అక్రమ ఇసుక డంపింగ్‌పై చర్యలు ఎక్కడ?..**

**అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ఆదివాసీ సంఘాలు**

ములకలపల్లి, ప్రభాతవార్త :

2వ పేజీలో...




# గిరిజన బీఈడీ - డీఈడీ కళాశాలల్లో పోస్టులే లేవు!

**మెరిట్‌తో నియామకాలు...**
**గౌరవ వేతనాలతోనే బోధన..!**
**రెగ్యులరైజేషన్ కోసం కోర్టు మెట్లు ఎక్కిన అధ్యాపకులు..!**
**విద్యార్థుల భవిష్యత్తు కాంట్రాక్ట్ అధ్యాపకుల చేతుల్లో..!**
**పోస్టుల మంజూరు ఎప్పుడు..?**
**ప్రభుత్వ నిర్ణయంపై ఉత్కంఠ..!**

**ప్రిన్సిపాల్ ఒక్కరే... రెండు కళాశాలల బాధ్యత..!**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : భద్రాచలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బీఈడీ, డీఈడీ కళాశాలల నిర్వహణ ప్రస్తుతం తాత్కాలిక ఏర్పాట్లతో కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల అంకంపాలెం ప్రధానోపాధ్యాయురాలు వై.కె.డి. భవాని డిప్యూటేషన్‌పై బీఈడీ, డీఈడీ కళాశాలలకు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.గతంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌పై వచ్చిన కొన్ని అభియోగాల నేపథ్యంలో ఆయనను బాధ్యతల నుంచి తప్పించగా, అప్పటికే డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న భవానికి అదనపు బాధ్యతగా బీఈడీ కళాశాల బాధ్యత కూడా అప్పగించారు.నిబంధనల ప్రకారం బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌కు పీజీ, ఎంఎడ్, పీహెచ్‌డీ అర్హతలు తప్పనిసరి. డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌కు పీజీ, ఎంఎడ్ అర్హతలు ఉండాలి. ఈ కళాశాలల్లో మొదటి ఏడాది, ద్వితీయ ఏడాది కలిపి బీఈడీలో 200 సీట్లు, డీఈడీలో 100 సీట్లు ఉన్నాయి. ఈ సీట్లన్నీ గిరిజన విద్యార్థుల కోసమే కేటాయించబడ్డాయి. విద్యార్థుల ప్రవేశాలు పూర్తిగా మెరిట్ ఆధారంగానే జరుగుతున్నాయి.అయితే బీఈడీ కళాశాలలకు పోస్టులు మంజూరైనా ఇప్పటి వరకు

2వ పేజీలో...



# రైతుల ప్రాజెక్టుపై మాఫియా పంజా!

**ఇన్స్ పెక్షన్ రోడ్లపై ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వొచ్చా..?**
**మంత్రి కష్టాన్ని మట్టితో నింపుతున్నదెవరు..?**
**కెనాల్‌ను పూడ్చేస్తున్న పెత్తందారులు**
**సాగునీటి కాలువపై సజావుగా దోపిడి**
**కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తి స్వాహా**
**సీతారామను కాపాడుతారా...**
**పూడ్చేస్తారా....?**

అశ్వాపురం, ప్రభాతవార్త

వేలకోట్ల రూపాయల ప్రజాధనం వ్యయం తో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు కెనాల్ పై ఇసుక మాఫియా పంజా విసురుతోంది.రారెవరు నాకు అడ్డం,అంతా నా ఇష్టం అంటూ విచ్చలవిడిగా సీతారామ కెనాల్ కరకట్టలపై భారీ లోడుతో ఇసుక లారీలు నాట్యం చేస్తున్నాయి.వీరు చేస్తున్న విధ్వంసకర రవాణా తో కెనాల్ కు రెండు వైపులా నిర్మించిన కరకట్టలు కుంగి పోతున్నాయి.సీతారామ ప్రాజెక్టు ద్వారా



2 లో..

# పట్టాలపై... 'పసి' చేతులు



2వ పేజీలో...

**రైల్వే కాంట్రాక్టర్ చేతిలో చిద్రమవుతున్న చిన్నారులు**
**బాల కార్మికుల చట్టానికి వ్యతిరేకంగా పనులు**
**పదిమందికి పైగా మైనర్ పిల్లలు రైల్వే కాంట్రాక్ట్ కూలీలుగా**
**విజిలెన్స్ దాడులు జరిగి హెచ్చరించినా మారని కాంట్రాక్టర్**
**బాల కార్మికులుగా మార్చిన కాంట్రాక్టర్ పై అధికారులు స్పందిస్తారా..?**
**కొత్తగూడెం టు చీమలపాడు రైల్వే ట్రాక్ పనుల్లో మైనర్లు**
**తక్కువ కూలీలు చెల్లిస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్న కాంట్రాక్టర్**
**పేదరికంతో మసకబారుతున్న చిన్నారుల బంగారు భవిష్యత్తు**

ఇల్లందు, ప్రభాతవార్త

దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన చిన్నారుల చేతుల్లో పుస్తకాలు ఉండాల్సిన వయసులో పనిముట్లు పెట్టడం సమాజానికి మచ్చగా నిలుస్తోంది. బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను అమలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తిగా మారలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కొత్తగూడెం-చీమలపాడు రైల్వే ట్రాక్ పనుల్లో మైనర్ బాలలను పనిలో పెట్టుకున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బాలల హక్కులను కాపాడాల్సిన

# ఒకే ఇంట్లో రెండుసార్లు ఆరిపోయిన చిరునవ్వులు..!

**14 ఏళ్ల క్రితం కవల సోదరి... ఇప్పుడు వైదిక మృతి**
**చివరి చూపు కోసం పాఠశాల ఎదుట ఎదురుచూసిన సహచర విద్యార్థులు**
**కన్నీటి సంద్రంగా మారిన ఏదులాపురం..**



16వ పేజీలో...

## గిరిజన బీఈడీ-డీఈడీ కళాశాలల్లో పోస్టులే లేవు..!

### మొదటి పేజీ తరువాయి..

భర్తీ చేయలేదు. డీఈడీ కళాశాలకు అయితే ఇప్పటివరకు శాశ్వత పోస్టులే మంజూరు కాలేదని తెలుస్తోంది. దీంతో బోధనా సిబ్బందిని పరీక్షలు, ఇంటర్వ్యూల ద్వారా మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి నెలసరి గౌరవ వేతనంతో సేవలు వినియోగించుకుంటున్నారు. కొంతకాలంగా సేవలు దిస్తున్న ఈ అధ్యాపకుల్లో పలువురు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ కేసులో తీర్పు ఇంకా వెలువడలేదు. శాశ్వత పోస్టుల భర్తీ, అధ్యాపకుల రెగ్యులరైజేషన్‌పై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని గిరిజన విద్యావేత్తలు, అధ్యాపకులు కోరుతున్నారు.

**కళాశాలలకు ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వారు:** దేవరాజ్, ప్రభుదయాల్, రామ్ సుధాకర్, శ్రీనివాసాచారి, మోహన్‌రావు, సాయన్న, నాగమణి, వీరునాయక్, ప్రస్తుతం వై.కె.డి. భవాని.

## రైతుల ప్రాజెక్టుపై మాఫియా పంజా....!

### మొదటి పేజీ తరువాయి..



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చివరి ఆయకట్టు భూమి వరకు సాగు నీరు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశయానికి ఈ మాఫియా గండి కొడుతుంది.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ కరకట్టలపై ఇసుక రవాణాకు ఏ విధంగా అనుమతులు ఇచ్చారు,అసలు అనుమతులు ఉన్నాయా, లేవా అనేది ముఖ్యంగా తేలాల్సిన విషయం.ఇరిగేషన్ ప్రాజెక్టు ఇన్స్ పెక్షన్ రోడ్లపై భారీ వాహనాలతో ఇసుక మట్టి రవాణా చేయటం వంటివి చట్టవిరుద్ధం,నిషిద్ధం,ఈ రవాణా రోడ్లను దెబ్బతీస్తుందని చట్టమే చెబుతుండగా విచ్చలవిడిగా దర్జాగా రవాణా చేస్తున్న వీరిని వెనుక నుండి ప్రోత్స హిస్తున్నదెవరనేది తెలియాల్సి ఉంది. దురదృష్టవశాత్తు ప్రాజెక్టు గేట్ల వద్ద మరమ్మత్తులు ఏర్పడ్డ పరిస్థితుల్లో ఆ ప్రదేశానికి చేరుకోవటానికి, భారీ యంత్రాలు వెళ్లి మరమ్మత్తులు చేయటానికి కనీసం రహదారి లేని దుస్థితి ఈరోజు ఏర్పడింది. ఇటువంటి పెను ప్రమాదం ఏర్పడినప్పుడు జరిగే ప్రాణ ఆస్తి నష్టానికి కారణం ఎవరు,అసలు అనుమతి లేకుండా రోడ్లను వాడితే ఇరిగేషన్ శాఖ అధికారులు జరిమానా విధించవచ్చు, వాహనాలను సీజ్ చేయవచ్చు కానీ ఈ రోజు వరకు అటువంటి పరిస్థితులు ఏమీ కనపడట్లేదని,వారి కనుసనల్లోనే నడుస్తుందనే అనుమానం కూడా స్థానిక రైతులు వెలిబుచ్చారు. అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని,స్వయంగా రైతులమే లారీలను అడ్డుకున్నామన్నారు. కరకట్టలను ఒక్కోచోట మీటర్ లోతు తవ్వి పై నున్న సిల్ట్ మొత్తాన్ని సీతారామ కెనాల్ వారిదే అన్నట్లు ప్రాజెక్టు కెనాల్ లోకి నెడుతున్నారని, ఇసుక రవాణాకు రాజమార్గాలు వేసుకుం టున్నారని, ఈ రైతుల ప్రాజెక్టును ప్రభుత్వం,మంత్రులు నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తుంటే కెనాల్ ను పూడ్చే అధికారం వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. అధికారులు సీతారామ ప్రాజెక్టు ను కాపాడుతారో లేదా పూడ్చివేసే వారికి మద్దతు నిస్తారో తేల్చుకోవాలని,వారి వల్ల కాని పక్షంలో ఈ ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన మేమే కాపాడుకుంటామని రైతులు హెచ్చరించారు. ఇక్కడ ఇంకొక విషయమేమి టంటే ఇసుంటా రమ్మంటే ఇల్లంతా నాదే అన్నట్లు కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తిని అక్రమంగా తరలిస్తూ పెత్తందారులు కోట్లు గడిస్తున్నారు.సీతారామ ప్రాజెక్టు కెనాల్ తవ్వకం ద్వారా వచ్చినటువంటి మట్టి,రాయి అక్రమంగా తరలుతుందని స్వయంగా అధికారులే చెప్పడం కోసం కొస మెరుపు.ఈ అక్రమాలకు అధికారులు ఫుల్ స్టాప్ పెట్టాలని రైతులు కోరుతున్నారు

## పట్టాలపై... "పసి" చేతులు

### మొదటి పేజీ తరువాయి..



బాధ్యత కలిగిన వ్యవస్థ కళ్లముందే ఈ పరిస్థితులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

**- పదిమందికి పైగా మైనర్ పిల్లలు రైల్వే కాంట్రాక్ట్ కూలీలుగా**

స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం, రైల్వే ట్రాక్ నిర్మాణ పనుల్లో పదిమందికి పైగా మైనర్ బాలలను కాంట్రాక్ట్ కూలీలుగా పనిచేయిస్తున్నట్లు తెలుస్తోంది. పాఠశాలకు వెళ్లాల్సిన వయసులో వారు మండుటెండల్లో, రైల్వే పట్టాల మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. చిన్నారులకు భద్రతా ప్రమాణాలు, రక్షణ పరికరాలు, ఆరోగ్య సౌకర్యాలు కల్పిస్తున్నారా లేదా అన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ప్రమాదకరమైన పనుల్లో మైనర్లను నియమించడం చట్టవిరుద్ధమే కాకుండా వారి ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుందని సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు.

**- కొత్తగూడెం టు చీమలపాడు రైల్వే ట్రాక్ పనుల్లో మైనర్లు**

కొత్తగూడెం–చీమలపాడు మధ్య జరుగుతున్న రైల్వే ట్రాక్ నిర్మాణ పనుల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మిక కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ ప్రాంతం నుంచి వచ్చిన పేద కుటుంబాల పిల్లలను తక్కువ వేతనాలతో పనిలో పెట్టుకున్నారని స్థానికులు అంటున్నారు.వారి వయస్సు నిర్ధారణ, ఆధార్ వివరాలు, విద్యా హక్కులు, బాలల సంక్షేమ శాఖ పర్యవేక్షణ వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**- తక్కువ కూలీలు చెల్లిస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్న కాంట్రాక్టర్**

పూర్తి స్థాయి కూలీలకు ఇవ్వాల్సిన వేతనం చెల్లించకుండా, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని మైనర్లతో తక్కువ కూలీకి పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను అవకాశంగా మార్చుకుని చిన్నారుల శ్రమను దోపిడీ చేయడం మానవత్వానికి విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు.బాల కార్మిక వ్యవస్థను అరికట్టేందుకు ఉన్న చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయా? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**- విజిలెన్స్ దాడులు జరిగి హెచ్చరించినా మారని కాంట్రాక్టర్**

స్థానికంగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, గతంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి సంబంధిత కాంట్రాక్టర్‌కు హెచ్చరికలు జారీ చేశారనే ప్రచారం ఉంది. అయితే ఆ తర్వాత కూడా పరిస్థితిలో మార్పు రాలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ అంశంపై సంబంధిత శాఖలు అధికారికంగా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. నిజంగా ఉల్లంఘనలు జరిగి ఉంటే, కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- పేదరికంతో మసకబారుతున్న చిన్నారుల బంగారు భవిష్యత్తు**

పేదరికం ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, ఒక చిన్నారి భవిష్యత్తును కూడా చీకటిలోకి నెట్టేస్తోంది. చదువు, ఆటపాటలు, ఆరోగ్యకరమైన బాల్యం దక్కాల్సిన వయసులో రోజువారీ కూలీ కోసం పనిచేయాల్సి రావడం బాధాకరం.ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, గురుకుల పాఠశాలలు, బాలల సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన చిన్నారులకు చేరుతున్నాయా అనే విషయాన్ని కూడా అధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉంది.

**- బాల కార్మికులుగా మార్చిన కాంట్రాక్టర్‌పై అధికారులు స్పందిస్తారా..?**

ఈ ఆరోపణలపై రైల్వే అధికారులు, కార్మిక శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, బాలల హక్కుల కమిషన్, పోలీసు శాఖలు సంయుక్తంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు కోరుతున్నారు. మైనర్లు పనిచేస్తున్నట్లు తేలితే వారిని వెంటనే పనుల నుంచి తప్పించి, విద్యా ప్రవాహంలోకి తీసుకురావడంతో పాటు, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. చిన్నారులను కార్మికులుగా కాకుండా విద్యార్థులుగా తీర్చిదిద్దడమే సమాజ బాధ్యత. ఒక చిన్నారి చేతిలో పనిముట్టు కనిపిస్తే అది కేవలం ఒక కుటుంబం సమస్య కాదు, సమాజం మొత్తం వైఫల్యానికి నిదర్శనం. అందుకే సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, బాలల హక్కులను పరిరక్షించే దిశగా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మంగళిగుట్ట ఇసుక నిల్వలపై అధికారుల మౌనమా...?

**ములకలపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని మంగళి గుట్ట గ్రామ శివారులో పాములేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక నిల్వలు జరుగుతున్నాయంటూ స్థానిక ఆదివాసీ సంఘాలు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఇప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ఈ అంశంపై ప్రభాతవార్తలో వరుసగా కథనాలు ప్రచురితమైనప్పటికీ రెవెన్యూ, పోలీసు శాఖలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడం చర్చనీయాంశమైంది.స్థానికుల కథనం ప్రకారం, సాధారణ ప్రజలు ఇంటి అవసరాల కోసం వాగు నుంచి కొద్దిపాటి ఇసుక తీసుకొచ్చినా కఠిన చర్యలు తీసుకునే అధికారులు, భారీ ఎత్తున లారీలల్లో ఇసుక తరలించి గుట్టలుగా నిల్వ చేస్తున్న ఘటనలను మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ ద్వంద్వ వైఖరి అధికారుల పనితీరుపై అనేక సందేహాలకు తావిస్తోందని పేర్కొంటున్నారు.

**"ఇదిగో వెళ్తున్నాం... అదిగో వెళ్తున్నాం..."**

అక్రమ ఇసుక నిల్వల విషయాన్ని స్థానిక పంచాయతీ పాలకవర్గం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అలాగే పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్నా, ఈ విషయమై తహసీల్దార్‌ను సంప్రదిస్తే "సిబ్బందిని పంపిస్తున్నాం" అనే సమాధానమే వస్తోందని, అయితే క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల మౌనం వెనుక మర్మమేంటి?**

అక్రమ ఇసుక డంపింగ్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ ర్యాంప్ నిర్వాహకులు గానీ, సంబంధిత అధికారులు గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించకపోవడం మండల వ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ పరిస్థితి కొనసాగితే వాగు నుంచి భారీ ఎత్తున ఇసుక తరలించి, పట్టా భూముల్లో "మేటలు" పేరుతో నిల్వ చేసి అక్రమంగా విక్రయించే అవకాశం ఉందని స్థానిక ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగే అవకాశం ఉన్నందున ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

## నేరాల ఛేదనలో మరింత కీలకమైన బాధ్యతలు నిర్వర్తించాలి

**పోలీస్ కమిషనర్ సునీల్‌దత్.**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**



నేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సూచించారు.మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్..నేరాలు,దొంగతనాలు,దోపిడీలు తదితరాలను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని,పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నేరాల ఛేదనలో కీలకంగా వ్యవహరించే సీసీఎస్‌ను పటిష్ట పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అంతేకాక ప్రాపర్టీ రికవరీపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.దర్యాప్తు వేగవంతం చేయడానికి క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టిపెట్టాలని ఆదేశించారు.

# పీయంఈజీపీ రుణాలు, ప్రీప్రైమరీ పోస్టుల నియామకాల్లో భారీ అక్రమాలు

**-విజిలెన్స్ విచారణకు**

**బిఆర్ఎస్ డిమాండ్**

ఖమ్మం టౌన్, ప్రభాతవార్త.

ఖమ్మం జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీయంఈజీపీ) కింద మంజూరు చేసే రుణాలు, తథాస్తుగా పాఠశాల విద్యారంగంలో ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు మరియు ఆయా పోస్టుల నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని భారత రాష్ట్ర సమితి పార్టీ తీవ్రంగా ఆరోపించింది. జిల్లాలో తలెత్తిన ఈ అక్రమాలపై తక్షణమే విజిలెన్స్ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంఈజీపీ పథకాన్ని జిల్లాలోని కొందరు దళారులు, రాజకీయ నాయకులు,బ్యాంక్ అధికారులు కలిసి పక్కదారి




పట్టించారు. సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో దాదాపు 90 శాతానికి పైగా ఎలాంటి యూనిట్లు (పరిశ్రమలు) స్థాపించకుండానే రూ.10 కోట్లకు పైగా రుణ సబ్సిడీలను బినామీల పేరిట బదిలీ చేసుకున్నారన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన, జియో ట్యాగింగ్ నిబంధనలను బొందపెట్టి దళారులతో కుమ్మక్కైన జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ (డీసీసీబీ) అధికారులు పెద్ద ఎత్తున ఈ రుణాలు మంజూరు చేశారన్నారు.నిజమైన అర్హత కలిగిన ఎస్సీ,ఎస్టీ, బీసీ మహిళా అభ్యర్థులకు బ్యాంకు లోన్లు ఇవ్వకుండా వేధిస్తుంటే, పైరవీకారులకు మాత్రం సబ్సిడీలు క్షణాల్లో విడుదలవుతున్నాయి అన్నారు.ఈ కుంభకోణంపై జిల్లా కలెక్టర్ వెంటనే విజిలెన్స్ విచారణ కమిటీని నియమించాలని, అక్రమాలకు పాల్పడిన సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ సహా బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.బీఈడీ,డీఈబీ వంటి ఉన్నత విద్యార్హతలు ఉన్న మెరిట్ అభ్యర్థులను పక్కనపెట్టి, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యేల ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ నియామకాలకు పాల్పడ్డారని ఆరోపించారు.ఈ మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ,మాజీ మండల,నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,పగడాల నాగరాజు,నాయకులు బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, యలమద్ది రవి, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న కోడి గుడ్డు ధర..

**కొనాలంటే సామాన్యులకు గడ్డు స్థితి.**

ఏన్కూరు,జూలై 28, ప్రభాతవార్త :

కోడిగుడ్డు ధరలు క్రమంగా పెరుగుతుండటంతో.. సామాన్య వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూర గాయల ధరలు ఆకాశానికి అంటుతున్న తరుణంలో కోడిగుడ్డు ధర కూడా పెరుగుతుండడం. .పేదల పౌష్టికాహారా నికి సవాలుగా మారుతుంది.రోజు ఒక గుడ్డు తింటే బలం వస్తుందని డాక్టర్లు సూచిస్తుండగా.. కోడిగుడ్డు కొనాలంటే బడ్జెట్ చూసుకునే పరిస్థితి ఏర్పడింది.ఒక గుడ్డు ధర ఏకంగా..ఎనిమిది రూపాయలకు చేరుకోవడంతో సామాన్యు డు కోడిగుడ్డును కూడా ఆలోచించి కొనాల్సిన పరిస్థితి నెలకొంది.మండలంలో డజన్ కోడిగుడ్లు 90.రూపాయనుంచి.. 96 రూపాయలకు విక్రయిస్తున్నారు.ఒకప్పుడు తక్కువ ధరకే అందుబాటులో ఉన్న కోడిగుడ్డు..ప్రస్తుతం కుటుంబ బడ్జెట్ పై అదనపు భారంగా మారుతుంది.కోడిగుడ్డు పేద..మధ్యతరగతి ప్రజలకు చవకైన పోషకాహార ము కావడం తెలిసిందే.దాని ధర అధికమవడంతో కొని తినలేని పరిస్థితి ఏర్పడింది.పోషకాహారంలో కీలకమైన కో డిగుడ్డు ధర పెరగడంతో రోజు కొనుగోలు చేసే కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.చిన్న హోటళ్లు..టిఫి న్ సెంటర్లు పెరిగిన ధరల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయి. కోడి గుడ్డుతో తయారయ్యే ఆహార పదార్థాల ధరలను కూడా పెంచుతున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.కోళ్ల దాణా ధరలు పెరగడం..రవాణా ఖర్చులు అధికం కావడం..వాతావరణ మార్పులు కారణంగా ఉత్పత్తి తగ్గటం వంటి అంశాలు కోడి గుడ్డు ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా కొందరు వ్యాపారులు వివరిస్తున్నారు.వర్షా కాలంలో కోళ్ల ఆరోగ్య సమస్యలు..కూడా ఉత్పత్తిపై ప్రభా వం చూపుతాయని చెబుతున్నారు.దీంతో మార్కెట్ కు వచ్చే గుడ్ల సరఫరా తగ్గి..ధరలు మరింత పెంచుతున్నట్లు తెలుస్తుంది.కోడిగుడ్ల ధరలు పెరగడంతో పేద..మధ్యతరగతి కుటుంబాలు అవసరమైన మేరకు కొనుగోలు చేయ లేకపోతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతిరోజు కోడిగుడ్డు అందించే కుటుంబాలు ఖర్చు తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది .పాఠశాలలు.హాస్టళ్లు..చిన్న హోటళ్లు..క్యాటరింగ్ నిర్వాహకులు కూడా పెరిగిన ధరలతో ఇ బ్బందులు పడుతున్నారు.కోడిగుడ్డు సంపూర్ణ పోషకాహారంగా గుర్తింపు పొందిన ఆహారం కావడం వలన.. ధరలు పెరగడం ప్రజల ఆహారపు అలవాట్లపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.గర్భిణీ మహిళలు..వృద్ధులకు కోడిగుడ్డు కీలకమైన పోషకాహారం కావడంతో ధరల పెరుగుదల ఇబ్బందిగా మారినట్లు తెలుస్తుంది .ఉత్పత్తి..సరఫరా వ్యవ స్థను బలోపేతం చేయడం ద్వారా కోడిగుడ్డు ధరలను అదుపులోకి తీసుకురావచ్చని కొందరు వ్యాపారులు సూచి స్తున్నారు.కోడిగుడ్డు ధరలు సామాన్యులకు భారంగా మారుతున్న తరుణంలో త్వరితగతిన పరిష్కార చర్యలు చే పట్టాల్సిన అవసరం ఉందని..వినియోగదారులు అభిప్రాయపడుతు న్నారు. సంబంధిత అధికారులు..మార్కెట్ ప రి స్థితులను ఎప్పటికప్పుడు సమీక్షి ంచి పెరుగుతున్న ధరలను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ధరలను నియంత్రించాలని వినియోగదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కామేపల్లి లో విజయవంతంగా రైతు నేస్తం 100 వ, కార్యక్రమం

**ఆదర్శ, అభ్యుదయ రైతులకు**

**ఘన సత్కారం**

**రైతులకు వర్షాభావ**

**పరిస్థితులపై అవగాహన**

**ప్రతి రైతు ప్రత్యామ్నాయ**

**పంటలను సాగు చేయాలి**

**ఏవో బి.తారా దేవి, తాసిల్దార్**

**శ్రీనివాసరా వు, ఎంపీడీవో**

**సోమలాల్ పిలుపు**

కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త: కామేపల్లి రైతు వేదికలో మంగళవారం రైతుల భాగస్వామ్యంతో రైతు నేస్తం 100 వ, కార్యక్రమం విజయవంతంగా మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భం గా ఏవో తారా దేవి, తాసిల్దార్ కేవీ శ్రీనివా సరావు, ఎంపీడీవో ధరావత్ సోమలాల్, స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి రైతులకువర్షా భావ పరిస్థితులను వివరించారు.ఈ నేపథ్యంలో ప్రతి రైతు విధిగా ప్రత్యా మ్నాయ పంటలను సాగు చేయాలని పి లుపునిచ్చారు.ఆరుతడి పంటలు అధిక దిగుబడులకు సోపానాలు అన్నారు.రైతే దేశానికి వెన్నుముక అన్నారు, రైతుల కోస మే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు నేస్తం కార్యక్రమాలను నిర్వహించి రైతులకు పంటల సాగు, యాజమాన్య పద్ధతులు, మెలకువలను ఎప్పటికప్పుడు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.రైతులు రైతు నేస్తం కార్యక్రమాలలో పాల్గొని విజ్ఞానాన్ని పెం పొందించుకొని పంటలను సాగు చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించి ఆర్థికంగా బలోపేతమై ప్రగతి పథంలో పయనించాలని పిలుపునిచ్చా రు.అనంతరం రైతు నేస్తం కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరైన రైతులకు, ఆదర్శ రైతులకు, అభ్యుదయ రైతులకు వారు శాలువా కప్పి ఘనంగా సత్కరించా రు.వ్యవసాయ రంగ అభివృద్ధిలో వారు చూపుతున్న కృషి, పట్టుదలను అభినం దించారు.విత్తన మేళా నిర్వహించి రైతు లకు అందుబాటులో ఉన్న విత్తనాల వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ వి వి ఎస్ శాస్త్రి, ఎంఈఓ జి. వెంకట్,సర్పంచ్ రెడ్యా, ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి,ఏ ఈ ఓ లు దీపక్ రెడ్డి, భాస్క ర్, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ అజ్మీర హరి,మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య, కొర్ర రాములు, కొమ్మినేని భద్రయ్య, దీవెల రంగయ్య,పోలూరి రామచంద్రయ్య, కొన కంచి శంకర్ రావు, ఏపూరి పాపారావు, జర్పల ఊద్య, జలగం నాగమణి, తాటిప ల్లి నరసింహారావు, అజ్మీర కృష్ణ, భూక్య సీతారాములు, ఖాదర్, రవి, కుమార్, కనికరపు వినయ్ కుమార్, కనికరపు సం పత్ తదితర రైతులు పాల్గొన్నారు.




# రిటైర్డ్ సీఐ సి.హెచ్.బాబురావుకు ఘన నివాళి

**-కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయం**

ఖమ్మం అర్బన్, జులై 28(ప్రభాత వార్త)



రిటైర్డ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.బాబురావు అకాల మరణం పట్ల విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.సంఘం నాయకులు మాట్లాడుతూ... పోలీసు శాఖలో బాబురావు నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథంతో విశేషసేవలు అందించారని కొనియాడారు. ఆయన మరణం పోలీసు కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతుని కుటుంబానికి అండగా నిలుస్తూ, విశ్రాంత పోలీసు అధికారుల సంఘం తరఫున రూ.25,000 కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ఎల్లప్పుడూ పోలీసు కుటుంబాల సంక్షేమానికి అండగా ఉంటుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం గౌరవ అధ్యక్షులు,వైరా మాజీ ఎమ్మెల్యేరాములు నాయక్, ప్రధాన కార్యదర్శి రుద్ర వెంకటనారాయణ, కోశాధికారి కే. సోమయ్య, విశ్రాంత సీఐలు జె. నరసింహారెడ్డి, వై. సుధాకర్, నాగయ్య, బత్తుల నాగేశ్వరరావు, సంజీవరావు, కే. నరసింహారావు, బి డి కె రత్నం,కే. శివాజీ, కోటేశ్వరరావు, ప్రభుదాస్ సి.హెచ్. రంగారావుతో పాటు సంఘ కార్యవర్గ సభ్యులు, పలువురు విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని బాబురావుకు ఘనంగా నివాళులర్పించారు.

# వేదవ్యాసుడి ఉపదేశాలను అనుసరిస్తూ ముందుకు సాగాలి

**మాజీ మంత్రి పువ్వాడ**

ఖమ్మం అర్బన్, జూలై (ప్రభాతవార్త)



గురు పౌర్ణమి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్ర జలకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని ఆయన పేర్కొన్నా రు. కృతయుగ ంలో దక్షి ణామూర్తిగా, త్రేతాయుగంలో దత్తాత్రేయుడిగా, ద్వాపరయుగంలో వేదవ్యాస మహర్షిగా, కలియుగంలో ఆదిశంకరాచార్యులుగా గురు స్వరూపం భాసిల్లిందని తెలిపారు.గురువును బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుల స్వరూపంగా భావించి ఆరాధించడం భారతీయ సంస్కృతిలో అనాదిగా వస్తున్న గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమిని గురు పౌర్ణమిగా జరుపుకోవడం, వేదవ్యాస మహర్షి జయంతిని స్మరించుకోవడమేనని ప్రజల విశ్వాసమని చెప్పారు. సత్యం,ధర్మం,దయ,ధ్యానం వంటి ఉన్నత విలువలతో జీవితాన్ని సార్థకం చేసుకోవాలని వేదవ్యాస మహర్షి బోధించిన ఉపదేశాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. గురువుల పట్ల ఎల్లప్పుడూ గౌరవభావంతో మెలగాలని, వారి మార్గదర్శకత్వంలో విజ్ఞానాన్ని, సంస్కారాన్ని అలవర్చుకొని మహోన్నత ఆశయాలతో జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.




# మొక్క నాటి... భవిష్యత్తును కాపాడండి

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్**

**భద్రాచలం, జూలై 28 (ప్రభాతవార్త):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడతామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్, యాంటీ డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో మొక్కల నాటారు. కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ప్రిన్సిపాల్, చెట్లు మనకు



ప్రాణవాయువుతో పాటు చల్లని నీడను అందిస్తాయని పేర్కొన్నారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మై భారత్ పోర్టల్ జిల్లా కన్వీనర్ రాంబాబు పర్యావరణ పరిరక్షణ అవసరం, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, మొక్కల వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ హావీలా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కిరణ్ కుమార్, బి. సుధాకర్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య ఆదేశాలతో ఏఎస్ఐ చంద్రశేఖర్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు మాదకద్రవ్యాలు సేవించి బైక్ నడిపితే వాళ్ల తల్లిదండ్రుల మీద కేసు అవుతుందని జరిమానా మరియు జైలు శిక్ష పడుతుంది అని తెలియజేశారు విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ గురించి మరియు లైసెన్స్ లేకుండా బైక్ నడపవద్దని తెలియజేశారు విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు పోలీస్ అక్క ప్రోగ్రాం గురించి మహిళ పోలీస్ కానిస్టేబుల్ శ్రీలక్ష్మి ్మ బాలికలకు ఏమైనా ఇబ్బంది ఏర్పడితే వెంటనే ధైర్యంగా సమాచారం ఇవ్వాలని బాలికలు సమయానుకూలంగా మెలగాలని ఎవరైనా మార్గమధ్యంలో ర్యాగింగ్ కామెంట్స్ చేస్తే వెంటనే సమాచారం ఇవ్వాల్సిందిగా బాలికలకు తెలిపారు బాలికలు కూడా ఎందులోనూ తక్కువ కాదని మంచిగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి కళాశాల డ్రగ్స్ కౌన్సిలర్ కెపిడి వరరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ఆగష్టు 9న జరుగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరపాలని అందుకొరకై ఈనెల 30న గురువారం రోజున ముఖ్య మైన నాయకులు హాజరై, సభ నిర్వహణపై చర్చించుట కొరకు సమావేశం కోడి సీతమ్మ ఇంటి ప్రాంగణంలో జరుగు తున్నదని ఆదివాసీ మండల అధ్యక్షుడు సోయం కామరాజు పిలుపునిచ్చారు మంగళవారం లక్ష్మీ ్మ నగరంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక సభ్యుల స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది ఈసందర్బంగా కామరాజు మాట్లాడుతూ మండలంలోని ఆదివాసీ విద్యార్థులు, యువకులు మేథావులు పెద్దలు మహిళలు ఉద్యోగస్తులు వివిధ రంగాలలో ఉన్న ఆదివాసీలు ఆయా గ్రామాల్లో జెండాలు ఎగురవేసి మండల సెంటర్ కు ఉదయం11గంటలకు హాజరై ప్రదర్శన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈసమావేశంలో కొమురం దామోదర రావు సరియం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## అధికారుల గైర్హాజరు పై సర్వసభ్య సమావేశంలో సర్పంచులు అసహనం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది ఈ సమావేశానికి పలు శాఖలకు చెందిన అధికారులు గైర్హాజర్ అవడంతో సర్పంచులు అసహనం వ్యక్తం చేశారు వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్దామంటే ఆ శాఖలకు చెందిన అధికారులు రాకపోవడంతో సర్పంచులు అసంతృప్తిని వ్యక్తపరిచారు కొన్ని కీలకమైన అంశాలపై ప్రశ్నలను లేవనెత్తుదామని వచ్చిన సర్పంచ్ లకు నిరాశే ఎదురైంది వచ్చే సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు చేపడుతామని ఎంపీడీవో వివేక్ రామ్ సర్పంచులకు తెలిపారు పోడు భూముల సమస్యలు ప్రభుత్వ భవన నిర్మాణ సమస్యలు మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో మంచినీటి సమస్య తదితర సమస్యలను లేవనెత్తడానికి సర్పంచులు సిద్ధమయ్యారు ఆ శాఖలకు చెందిన అధికారులు రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు కొన్ని శాఖలకు చెందిన అధికారులు తమ ప్రగతి నివేదికను సర్పంచులకు వినిపించారు వీటిపై అధికారులు సర్పంచులు చర్చించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి ్మ తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీ ఓ వీరారెడ్డి ఏ ఈ ఉపేందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## గ్రామ పాలనపై డీపీఓ నిఘా..

**ఆకస్మిక తనిఖీతో రికార్డుల పరిశీలన**

**అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, పథకాల అమలుపై ఆరా**

**పారదర్శక నిర్వహణకు అధికారులకు సూచనలు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన డీపీఓ, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యనిర్వాహక అధికారి సంపత్ శ్రీనివాస్ నుంచి వివిధ అంశాలపై సమాచారం సేకరించి, రికార్డుల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మంద నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్నతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంత పట్టింపులేని తనమా

**సమావేశాలంటే చులకనా.**

**సర్వసభ్య సమావేశానికి హాజరు కాని**

**అధికారులపై ఎంఎల్ ఏ అసహనం**

**నోటీస్ లు ఇవ్వండి ఎంపిడివోకి ఆదేశాలు**

**పలు శాఖల అధికారుల గైర్హజరు**

**మండల సమీక్ష లో ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు**

**చర్ల, జులై28, ( ప్రభాతవార్త )** ప్రజలు ప్రజా ప్రతినిధులు అంటే మండల స్థాయి అధికారులుకు చిన్న చూపా ఎంతో ప్రాముఖ్యత కలిగిన సర్వ సభ్య సమావేశానికి అధికారులు ఎలా గైర్హజరు అవుతారని ఎంఎల్ ఏ వెంకట్రావు మండిపడ్డారు. సమావేశానికి



హాజరుకాని అధికారులకు నోటీస్ లు ఇవ్వాలని ఎంపిడివో ఈదయ్యను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎల్ ఏ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఎలినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దశలో త్రాగునీరు సాగునీటిపై ప్రత్యేక చర్చ జరగాల్సిన సవింలో ఆయా శాఖలకు చెందిన అధికారులు రాకపొవడం అసహనం వ్యక్తం చేసారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆయా శాఖల్లో ఎం జరుగుతుంది. పంచాయతీ లలో అభివృద్ధి పనులపై అవగాహన కల్పించాల్సి ఉండగా ఎందుకు హాజరుకాలేదని ఎంపిడివో ని అడిగారు. అందరికీ సమవేశం గురించి తెలియపల్చారా లేదా అని ప్రశ్నించారు. అంగన్ వాడీ వైద్య శాఖ వ్యవసాయ శాఖలపై లోతైన సమీక్ష నిర్వహించారు. మళ్లీ జరిగే సమావేశానికి అందరు అధికారులు హాజరైయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇరవై మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ ్మ చెక్కులను అందించారు.

## విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని



కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని బత్తులనగర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి ముఖ్య అతిథిగా, ఉప సర్పంచ్ భూక్యా మోహన్ విశిష్ట అతిథిగా హాజరై మొత్తం 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమాజ సేవా దృక్పథంతో విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న టీం సంభవ ఫౌండేషన్ సేవలను అభినందించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు సపావత్ బాలకృష్ణ చౌహాన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి ఐఎన్‌టీయూసీ కార్యాచరణ

## 12వ జేబీసీసీఐ వేజ్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలి: ఎండీ రజాక్

రుద్రంపూర్, జూలై 28 ప్రభాతవార్త: సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, నూతన బొగ్గు గనుల సాధన లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ కార్యాచరణను మరింత బలోపేతం చేయనున్నట్లు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ తెలిపారు. మంగళవారం రుద్రంపూర్‌లో నిర్వహించిన సమావేశంలో గోదావరిఖనిలో సోమవారం జరిగిన ఐఎన్‌టీయూసీ కోర్ కమిటీ సమావేశంలోని కీలక నిర్ణయాలను సెంట్రల్, పిట్, బ్రాంచ్, ఇన్‌చార్జ్ నాయకులకు వివరించారు. డాక్టర్ బి. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో సింగరేణి భవిష్యత్ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. సింగరేణికి మరిన్ని బొగ్గు బ్లాకులను కేటాయించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకోవాలని, కార్మికుల ప్రయోజనాల కోసం 12వ జేబీసీసీఐ



(జేబీసీసీఐ) వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని సమావేశంలో తీర్మానించినట్లు చెప్పారు. అలాగే పేర్క్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు, సొంత ఇంటి పథకం అమలు, అలియాస్ పేర్లు, విజిలెన్స్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం, పెండింగ్ హామీల అమలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, గనుల్లో భద్రతా ప్రమాణాల మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, సంస్థ విస్తరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఐఎన్‌టీయూసీ మహాసభలకు కార్యాచరణ రూపొందించడంతో పాటు అన్ని ఏరియాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించాలని, అవసరమైతే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని కూడా సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో జీడుల రాజేశ్వరరావు, పోశం శ్రీనివాస్ విప్లవ్, గోపు కుమార్ స్వామి, ఎండీ సత్తార్ పాషా, ఈ. మోహన్ రెడ్డి, సాగర్, బొద్దుల రవీందర్, భాను కమల్, కే. నాగేశ్వరరావు, కే. కుమార్, జల్లి కిరణ్, కే. కృష్ణమోహన్, మజీద్, భరత్, బొజ్జ వెంకటేశ్వర్లు, చందులాల్, కే. శ్రీనివాస్, ఎస్‌డీ యాకుబుద్దీన్, ఎస్‌కే గులాం గౌస్, సాయి, పృథ్వీ, వల్లాల సాంబశివరావు, డేవిడ్ రాజ్, జోసెఫ్ లెనిన్ బాబు, రహీం, టి. శ్రీనివాస్, కే. వెంకటేశ్వరరావు, నవీన్, విజయ్ కుమార్, లగ్గాల అజయ్, క్రాంతి కుమార్, వినోద్ బూన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం.. అధికారులకు జెడ్పీ సీఈఓ ఆదేశాలు

పాల్వంచ, జూలై 28 ,ప్రభాత వార్త:



గ్రామపంచాయతీల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సీఈఓ) బి. నాగలక్ష్మి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు మంగళవారం పాల్వంచ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో పాటు అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామపంచాయతీల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, జలసిరి పనులు, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షి ంచారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బి. నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ పోతవరం శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి జి. శ్రీనివాస్, ఎంపీడీవో బి. రాజారావు, మండల పంచాయతీ అధికారి షేక్ షాబ్బా, వివిధ శాఖల అధికారులు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించండి

## భద్రాద్రి కొత్తగూడెం డీఆర్డీవో, అదనపు కలెక్టర్ విద్యా చందన

## ఇంకుడు గుంతలపై గ్రామస్తులకు, రైతులకు అవగాహన కల్పించాలి

చంద్రుగొండ ప్రభాతవార్త



వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఆర్డీవో, అదనపు కలెక్టర్ విద్యాచందన అధికారులను ఆదేశించారు. చంద్రుగొండలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారి ప్రేమ్ కుమార్ అధ్యక్షతన మండలంలోని అన్ని శాఖల అధికారులతో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.... గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలను ఆయా గ్రామ పంచాయతీల్లో రైతు వేదికలో ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. జలసిరి కార్యక్రమంపై అధికారులకు ఆమె అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి ఇంకుడుగుంత, పొలానికి పంటకుంట, ఊరుకు ఊటకుంట ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. పంట కుంట, ఊటకుంట, ఇంకుడుగుంతలను ఎలా ఏర్పాటు చేసుకోవాలో వివరించారు. వనమహోత్సవంలో మొక్కలను నాటి వాటిని సంరక్షి ంచుకోవాలన్నారు. అర్హులైన పింఛనుదారుల జాబితా తయారు చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపు విధానం గురించి వివరించారు. ఉద్యానపంటలు సాగు చేస్తే ప్రభుత్వం నుంచి ఇచ్చే రాయితీల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన మండల ప్రత్యేకాధికారి, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.... అధికారులు విధులు ప్రమంగా నిర్వహించి ప్రజలతో మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరైయ్యారు.



# జలసిరి పనులను పరిశీలించిన ఎంపీడీవో రాజారావు

పాల్వంచ, జూలై 28, ప్రభాత వార్త:



పాల్వంచ మండలంలోని నాగారం కాలనీ, పునుకుల, బిక్కు తండా గ్రామాల్లో జలసిరి కార్యక్రమం కింద చేపడుతున్న ఫారం పాండ్ పనులను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పి. రాజారావు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారం పాండ్ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. జలసిరి కార్యక్రమం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించి, గ్రామాల్లోని వీవో గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఏపీఓ, ఈసీ, టీఏ, ఎఫ్ఏ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# 100వ " రైతు నేస్తం" వైభవంగా నిర్వహణ ..

ములకలపల్లి, జూలై 28 ప్రభాతవార్త: మండలంలోని ములకలపల్లి, పూసుగూడెం, జగన్నాథపురం రైతు వేదికల్లో మంగళవారం 100వ 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూసుగూడెం రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక సాగు పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడి సాగుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకోవడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అనంతరం రైతు నేస్తం కార్యక్రమానికి క్రమం తప్పకుండా హాజరవుతున్న రైతులతో పాటు ఉత్తమ సేవలు అందిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులను కలెక్టర్ శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ భరత్, పూసుగూడెం సర్పంచ్ ధర్మ, సీతారాంపురం సర్పంచ్ రవి, వీకే రామవరం సర్పంచ్ ఆదిలక్ష్మి , మండల వ్యవసాయ అధికారులు అరుణ్ బాబు, శంభో శంకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుజాత, రాహుల్, రమేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పౌర్ణమి సందర్భంగా కనకదుర్గ దేవస్థానంలో చండీహోమం

## 30న హుండీ కానుకల లెక్కింపు

పాల్వంచ, జూలై 28, ప్రభాత వార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో పౌర్ణమి సందర్భంగా ఈ నెల 29న (బుధవారం) చండీహోమం నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఏ. విజయకుమార్ తెలిపారు. చండీహోమంలో పాల్గొనదలిచిన భక్తులు రూ. 2,516 చెల్లించి టికెట్ పొందడంతో పాటు తమ గోత్రనామాలను నమోదు చేసుకోవాలని సూచించారు. హోమంలో పాల్గొనే దంపతులకు శేషవస్త్ర ప్రసాదంతో పాటు ఉచిత అన్నప్రసాదం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రత్యక్షంగా హాజరుకాలేని భక్తుల పేరుతో కూడా సంకల్పం చేసి హోమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. హోమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించాలని, పురుషులు ధోతీ-కండువా, మహిళలు చీర ధరించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 6303408458 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే, దేవస్థానంలో మార్చి 20 నుంచి జూలై 29 వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపును ఈ నెల 30న (గురువారం) ఉదయం 9 గంటల నుంచి ఆలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పారదర్శకంగా హుండీ లెక్కింపు చేపట్టనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి**

**సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, జూలై 28 ప్రభాతవార్త:** మొదటి విడత కింద ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కొత్తగూడెంలోని క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ కార్పొరేషన్, మండల ప్రజాపరిషత్ అధికారులతో ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో నిర్మాణాల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇండ్ల నిర్మాణాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి సొంతింటి కల నెరవేరేలా యంత్రాంగం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా రాబోయే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగానే పక్కా ప్రణాళికలతో సంసిద్ధంగా ఉండాలని అధికారులను కోరారు. ప్రజాధనం వృథా కాకుండా, నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట వేస్తూ పేదలకు నాణ్యమైన ఇళ్లను అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులపై దృష్టి సారించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. సమీక్షా సమావేశంలో కార్పొరేషన్ కమిషనర్ సుజాత, చుంచుపల్లి ఎంపిడివో సుభాషిణి, లక్ష్మీ ్రదేవిపల్లి ఎంపిడివో సుస్మిత, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# ఐటీ కోర్, సైబర్ సెల్ విభాగాలను సందర్శించిన ఎస్పీ

**డిజిటల్ పోలీసింగ్ వ్యవస్థలపై సమీక్ష**



**కొత్తగూడెం క్రైమ్, జూలై 28 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీ కోర్, సైబర్ సెల్ విభాగాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించి డిజిటల్ పోలీసింగ్‌కు సంబంధించిన కీలక వ్యవస్థల పనితీరు, పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీటీఎన్ఎస్, ఈసాక్ష ్య, సీఈఐఆర్ పోర్టల్, నాట్‌గ్రిడ్ వ్యవస్థలను నిర్వహిస్తున్న సిబ్బందితో విడివిడిగా సమావేశమై ఆయా విభాగాల పనితీరు, పెండింగ్ అంశాలు, సాంకేతిక సమస్యలు, డేటా నమోదు, సేవల అమలుపై సమీక్షి ంచారు. కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, కేసుల సమాచారాన్ని సకాలంలో నమోదు చేయాలని సూచించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్ల గుర్తింపు, బ్లాక్ చేయడం, రికవరీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నాట్‌గ్రిడ్/గాండీవా వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ సమాచార విశ్లేషణ ద్వారా నేరాల నియంత్రణ, దర్యాప్తులో మెరుగైన ఫలితాలు సాధించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణ స్పందన, బాధితుల డబ్బు రికవరీ, పెండింగ్ కేసుల వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. జీఆర్ఎం, ఎంఆర్ఎం, సమన్వయ, సహాయోగ్ పోర్టల్లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రజలకు డిజిటల్ అరెస్ట్, సైబర్ మోసాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్111 అమలు చేయాలని, అధికారులు, సిబ్బంది నిరంతరం సాంకేతిక శిక్షణ పొందుతూ సైబర్ నేరాల నియంత్రణలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అన్ని విభాగాల సిబ్బంది డేటా భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అధికారిక సమాచారాన్ని గోప్యంగా భద్రపరుస్తూ సైబర్ భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఐటి కోర్ ఎస్సై గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మారుమూల విద్యార్థుల ఉన్నత చదువులే లక్ష్యం

**టీం సంభవ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దుదాబాయి**



**లక్ష్మీ్రదేవిపల్లి, జూలై 28 ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష ్యంతో విద్యాభివృద్ధి కోసం టీం సంభవ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దుదాబాయి అన్నారు. మంగళవారం టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సపావత్ బాలకృష్ణ చౌహాన్ అధ్యక్షతన బూర్గంపాడు మండలం బత్తులనగర్ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు బ్యాగులు అందజేయడం జరిగింది. అదేవిధంగా చర్ల మండలంలోని కొండివాయి, ముల్కలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు కలిపి మొత్తం 120 మంది విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, జ్యామెట్రీ బాక్సులు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని పేద విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న టీం సంభవ ఫౌండేషన్ సేవలు ఎంతో గొప్పవని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రశంసిస్తూ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేష న్ వాలంటీర్ రూప్లా నాయక్ మాట్లాడుతూ... భవిష్యత్తులో కూడా మరిన్ని విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలను మారుమూ ల ప్రాంతా ల్లో నిర్వహించి మరింత మంది విద్యార్థులకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సాగర్ సర్పంచ్ తాటివాణి, ఉప సర్పంచ్ మోహన్, ఎఫ్ఎల్ఎన్ జిల్లా మానిటరింగ్ మేనేజర్ అల్లూరి రెడ్డి, మండల రిసోర్స్ పర్సన్ జగన్, ఉపాధ్యాయులు భాస్కర్, సి ఆర్ పి శారదా, అంగన్వాడి జ్యోతి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు రజిత, సమ్మయ్య, నరేష్, రామకృష్ణ, మల్లేశ్వరి, రాము, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధికి సమన్వయమే కీలకం ..

**మండల పరిషత్ ప్రత్యేక అధికారి రమేష్**




**ములకలపల్లి, జూలై 28 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి ఎం. రమేష్ సూచించారు. మంగళవారం ములకలపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్పంచులు, మండల అధికారులతో సామర్థ్యాల పెంపుదలతో పాటు గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుతాయని అన్నారు. సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, వైద్య సేవలు, మంచినీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, జలసిరి కార్యక్రమం అమలు తదితర అంశాలపై శాఖల వారీగా విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎస్.వి.సత్యనారాయణ, ఎంపీఓ పి. రమేష్, మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్ బాబు, మండల విద్యాధికారి సత్యనారాయణ , మిషన్ భగీరథ ఏఈ వర ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి ్మ, వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం వలన రైతులు వరి వేసుకోవద్దు ఆరుతడి పంటలే వేసుకోవాలి

**పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూలై 28 ప్రభాతవార్త:** ఎల్ నినో ప్రభావం వలన రైతులు వరి పంటలను వేసుకోవద్దని ఆరుతడి పంటలే వేసుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం లోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన విత్తనమేలలో రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. రైతులకు వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు పడే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వరి పంట వేసుకుంటే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ప్రత్యామ్నాయ పంటలుగా కంది, మినుములు, పెసర, మొక్కజొన్న, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, ఆయిల్ ఫామ్, కూరగాయలు, సజ్జలు, రాగులు వంటి ఆరుతడి పంటలు వేసుకోవాలన్నారు. 27, 28, 29 తేదీల్లో రైతు వేదికల్లో విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నారని అన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి పి.శంభో శంకర్, ఏ.ఇ.ఓ లు సత్యం, విశాల, పవన్, హార్టికల్చర్ ఆఫీసర్ కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, రైతులు కొండం వెంకన్న గౌడ్, పుప్పాల నాగేశ్వరరావు, భద్రు, సుధాకర్, రాములు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.



# 30 న బోనకల్ లో సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులు

**బోనకల్, ప్రభాతవార్త :**

దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ శ్రేణులను సైద్ధాంతికంగా మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో మధిర, బోనకల్, చింతకాని మండలాల కార్యకర్తలకు ఈ నెల 30వ తేదీన బోనకల్‌లో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ శిక్షణ తరగతుల్లో దేశ రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, కార్మిక–కర్షక ఉద్యమాలు, పార్టీ సిద్ధాంతాలు, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజా ఉద్యమాల దిశ తదితర కీలక అంశాలపై పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా కార్యకర్తల్లో సైద్ధాంతిక స్పష్టతతో పాటు ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తిని మరింత పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని వెల్లడించారు. మధిర, బోనకల్, చింతకాని మండలాల పరిధిలోని సుమారు 500 మంది పార్టీ సభ్యులు ఈ శిక్షణలో పాల్గొంటారని తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆయన కోరారు

# మధిర పట్టణ అభివృద్ధి పనులకు రూ.64 కోట్లు మంజూరు

## పట్టణ రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి మోక్షం

**మధిర జూలై 28 ప్రభాతవార్త**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు గాను రూ 64 కోట్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. పట్టణ పరిధిలోని 22 వార్డులలో అంతర్గత రహదారులు ఇతర మోలిక సదుపాయాల కల్పన కు సంబంధించి ఈ నిధులను వెచ్చించనున్నారు. ఈ మేరకు మంగళవారం మధిర క్యాంపు కార్యాలయం వద్ద డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కొనదని కుమార్ మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ కౌన్సిలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి వార్డు కౌన్సిలర్ పరిధిలో అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించి వివరాలను సేకరించి 64 కోట్ల రూపాయల అంచనాలకు అవసరమైన మేరకు ప్రతిపాదనలను సిద్ధం చేయనున్నట్లు వారు తెలిపారు. సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పట్టణం మండలంలో పర్యటించి నిధుల విడుదలకు సంబంధించి వివరాలు వెల్లడించారు. అలాగే మధిర పట్టణంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే అండర్ పాస్ రహదారి నిర్మాణం కు సంబంధించి రైల్వే శాఖ ద్వారా రూ 34 కోట్లు మంజూరైన సంగతి తెలిసిందే. అయితే ఈ పనుల నిర్వాహనకు సంబంధించి ఏ ప్రాంతంలో నిర్మాణం చేపట్టాలన్న ఆలోచనల మేరకు గతంలోనే రైల్వే శాఖ ఆర్ అండ్ బి మున్సిపల్ శాఖల అధికారులకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించిన సంగతి విధితమే. ఈ క్రమంలోని స్థల నిర్ణయానికి సంబంధించి ఆర్ అండ్ బి శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సోమవారం స్పష్టమైన ఆదేశాలిస్తూ రూపొందించిన మ్యాపుల ఆధారంగా స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి సానుకూలత మేరకు అండర్పాస్ రహదారి నిర్మాణానికి సంబంధించి తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆర్ అండ్ బి డిఈ శంకరయ్య ఏఈ రాంబాబు తయారుచేసిన రెండు బ్లూ ప్రింట్ మ్యాపులతో స్థల సేకరణ అంశాలు చేపట్టడం ద్వారా అంతర్గత రహదారుల అనుసంధానం వ్యాపార సముదాయాల ప్రాంతాలలో రహదారుల విస్తరణ తదితర అంశాలపై నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ప్రధానంగా ప్రస్తుతం రైల్వే గేటు ఉన్న ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టడం ద్వారా ఇరువైపులా 150 మీటర్ల వరకు స్థల సేకరణ చేయవలసిన అవసరం ఉందని దీనితోపాటు వ్యాపార సముదాయాలకు సంబంధించి అంతర్గత రహదారులకు సంబంధించి ప్రధానంగా రైల్వే స్టేషన్ బస్టాండ్ లను అనుసంధానిస్తూ ఉన్న రహదారిని విస్తరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉంటుంది. మరో ప్లాన్ ప్రకారం ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం ప్రాంతం నుండి రోడ్డు విస్తరణ చేపడుతూ ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని రహదారిని కలుపుతూ రైల్వే ట్రాక్ కిందగా బస్టాండ్ రోడ్డును కలుపుతూ ఈ అండర్ పాస్ నిర్మాణం చేపట్టే విధంగా రూపొందించారు. తొలి ప్లాన్ మేరకు ప్రైవేటు వ్యక్తులు వ్యాపార సంస్థల కు సంబంధించిన భవనాలు రహదారులు అడ్డుగా నిలిచి నిలవడం వీటిని ప్రత్యేకంగా మార్కెట్ ధరకు కొనుగోలు చేసి పరిహారం చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతుంది. దీనివలన ప్రధాన రహదారి కి ఇరువైపులా 150 మీటర్లు మేరకు ఇరువైపులా గోడను నిర్మించి అండర్ పాస్ నిర్మాణం చెప్పటాల్సి ఉంటుంది. రెండవ నమూనా మేరకు రహదారి విస్తరణ చేపట్టడం జరిగినప్పటికీ రైల్వే స్థలాలకు సంబంధించిన భూముల మీదుగానే అండర్పాస్ నిర్మాణానికి మార్గం ఏర్పాటు చేస్తుండడంతో భూసేకరణ సమస్య అత్యల్పంగా ఉంటుందని అధికారులు వెల్లడించారు. రెండో ప్లాన్ మేరకు ఆమోదం లభిస్తే ప్రస్తుతం ఉన్న రైల్వే గేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి (నడకదారి వంతెన) ను నిర్మించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో చేపట్టిన పరిశీలన అనంతరం రెండో ప్లాన్ కు దాదాపుగా సానుకూలంగా అభిప్రాయాలు వ్యక్తం చేయడం జరిగిందని దీని మేరకు జిల్లా కలెక్టర్ కు నివేదించి నిర్మాణానికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఎట్టకేలకు మధిర పట్టణాన్ని రెండుగా విభజిస్తున్న రైల్వే ట్రాక్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు పరోక్షంగా నష్టపోతున్న వర్తక వ్యాపార వర్గాలకు అండర్ పాస్ నిర్మాణానికి అవసరమైన చర్యలు వేగవంతంగా కొనసాగుతుండడంతో అన్ని వర్గాల ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ పాలకవర్గం డెవలప్మెంట్ కమిటీ మధిర పట్టణ అభివృద్ధికి 60 కోట్లు మంజూరు చేయడంతో పాటు రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు మున్సిపల్ పాలకవర్గం చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ కోనదని కుమార్, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి వాసిరెడ్డి రామనాథం బెజవాడ రవిబాబు రంగా శ్రీను మిర్యాల రమణ గుప్తా పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ తలుపుల వెంకటేశ్వర్లు నకరికంటి గోవిందు, మోదుగు బాబు ఎస్ ఆర్ కె చక్రి తూములూరి రాజా కౌన్సిలర్లు రమణానాయక్ నకిరికంటి రాజేశ్వరి బోడేపూడి రేవతి వెంకట్రావు ధారా నాగార్జున పలువురు నాయకులు వర్తక వ్యాపార వర్గాల ప్రముఖులు డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# కమ్యూనిస్టుల పోరాటాలు ఎప్పటికీ వృధా కావు....

**చింతకాని ప్రభాత వార్త జూలై 28**



కమ్యూనిస్టులు చేసే పోరాటాలు వారు చేసే ప్రాణ త్యాగాలు ఎప్పటికీ వృధా కావని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు తెలిపారు. మంగళవారం పందిళ్ళపల్లి గ్రామం లో 13 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ గుండాలచే హత్య గావించబడిన అలవాల శ్రీనివాసరావు వర్ధంతి సభలో మాట్లాడుతూ అలవాల న్యాయ వాది వృత్తి చేస్తూనే గ్రామంలో పార్టీ కార్యకలా పాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ పార్టీ బలోపే తానికి ఎంతగానో తోడ్పాటునం దించేవా డన్నారు. శ్రీనివాసరావు అసియాలను స్మరించుకుంటూ పోరాటాలు చేస్తూనే గ్రామంలో ఉన్న పార్టీ కార్యక ర్తలంతా కలిసి ఈరోజు గ్రామపంచాయతీ సర్పం చ్ నీ కైవసం చేసుకోవడ ఆయన ఆసియాలను సాధించినట్లు అవుతుం దన్నారు. శ్రీనివాసరావు లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి లోటుగా భావించిన ప్పటికీ చేసిన త్యాగం వృధా కాలేదని అన్నారు. సిపిఎం పార్టీ చేసే ఉద్యమాలు పోరాటాల వాళ్ళనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది తప్ప, మరే ఏపార్టీలు కూడా పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే స్వభావం వారికి లేదన్నారు. శ్రీనివాస రావు లాంటి వ్యక్తిని స్ఫూర్తిదాయకంగా తీసుకుని గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మ, సిపి ఎం పార్టీ శాఖ కార్యదర్శి లింగం కోటి, కొల్లి నారాయణ, బండ్ల.రామయ్య, అలవాల నారా యణ, సాయి, ప్రవీణ్, నాగేశ్వరరావు,, పాల్గొన్నారు.




## ఈయాల్స్ ఉత్తర్వులు విడుదల చేయండి



**బోనకల్, ప్రభాతవార్త :**

2025 వేసవి కాలంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఈయల్స్ మంజూరు చేయాలని, సెలవు కాలములో పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసియల్స్ మంజూరు చేయాలని, జన గణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఇయల్స్ మంజూరు చేయాలని, సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం నాడు టియస్ యు టి ఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి దామాల .పుల్లయ్యకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ , జిల్లా నాయకులు సద్దా బాబు,మండల అధ్యక్షులు చిన్న రంగారావు,మండల కోశాధికారి పి.నరసింహారావు, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జల్లా. కోటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్రసింహ, కార్యదర్శులు వి.రామారావు,యు.గంగాభవాని, రేఖం శ్రీను,డి.అనిత, నసీమా, అరుణ కుమారి, రాజ వేణు, యన్ .వెంకటేశ్వర్లు శ్రీలక్ష్మి, అంజమ్మ, ప్రశాంత్, ఉషా కిరణ్, విజయలక్ష్మి,, రామకృష్ణ మ్మ , సుధా తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ కళాశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు

**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరితహారం ప్రోగ్రాం ను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ



మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమం ఎంతో గొప్పది మన పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత చెట్లు మనకు ప్రాణవాయువును,నీడ ,వర్షాలు, స్వచ్ఛమైన గాలి మరియు పర్యావరణ సమతుల్యతను అందిస్తాయి అందుకే ఒక మనిషి ఒక మొక్క అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి నేటి కాలంలో పెరుగుతున్న కాలుష్యం అడవుల నరికివేత వాతావరణ మార్పులు వంటి సమస్యలకు చెట్లు పెంపకం ఒక ముఖ్యమైన పరిష్కారం. మనము నాటే ప్రతి మొక్క భావితరాలకు అమూల్యమైన సంపద. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా భావంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి. ఒక మొక్కను నాటి అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. కళాశాల రాజనీతి ఆధ్యాపకులు జోనతాన్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ యూనిట్ కి అభినందనలు తెలియజేశారు. లైబ్రరీన్ మోహన్ మాట్లాడుతూ వాలంటీర్స్ తో స్లొగన్స్ ని చెప్పించడం జరిగింది. చెట్లు నాటుదాం ప్రకృతిని కాపాడుదాం, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు హరితహారం లక్ష్యాలను విజయవంతం చేయడానికి మనందరం కృషి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, శాంతి ప్రియ, యశోద, యూ డి సి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు

# సమగ్ర ప్రణాళికలతోనే గ్రామాల అభివృద్ధి

**ఎల్నినో ప్రభావాన్ని సమిష్టిగా అధిగమించాలి**

**భూగర్భజాల జలాల సంరక్షణకు "జలసిరి"**

**ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 28:** సమగ్ర ప్రణాళికలతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యమని, ఇందుకు అధికార యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ముందుకు సాగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సమావేశానికి కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీల్లో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, సాధించాల్సిన లక్ష్యాలపై మండల స్థాయి అధికారులు, సర్పంచులతో విస్తృతంగా చర్చించారు. జలసిరి కార్యక్రమం కింద ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, ఫారం పాండ్స్, పరకొలేషన్ ట్యాంకుల నిర్మాణం, అలాగే ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో సుమారు 40 మిల్లీమీటర్ల వర్షపాతం లోటు నమోదైందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సాధారణం కంటే అధిక వర్షాలు కురిసినప్పటికీ, ఈ ఏడాది పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. దాదాపు 25 సంవత్సరాల తర్వాత ఎల్నినో ప్రభావం కారణంగా అధిక ఉష్ణోగ్రతలు, గాలిలో వేడి శాతం పెరగడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ, నీటిపారుదల, పశుసంవర్ధక, విద్య తదితర శాఖలు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు మండల స్థాయి సమావేశాల్లో విస్తృతంగా చర్చించి, రాబోయే సంవత్సరంలో ఎల్నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం నాలుగు ఫారం పాండ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. గాంధీనగర్, గుండ్లరేవు, కాకర్ల, కొత్తూరు పలు గ్రామాల్లో ఇప్పటివరకు ఫారం పాండ్లు గుర్తించలేదని, ఆయా గ్రామాలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో పర్కొలేషన్ ట్యాంకులు, ఫారం పాండ్లు ఏర్పాటు చేసేలా సర్పంచులు, అధికారులు రైతుల్లో అవగాహన కల్పించి సహకరించాలని ఆమె కోరారు. అనంతరం శాఖల వారీగా మండలంలో చేపడుతున్న కార్యక్రమాలను మండల స్థాయి అధికారులు వివరించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శైలజ, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీఓ తులసిరాం, ఎస్సై జీనత్ కుమార్, పలు శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

# జీవో76కు బ్రేక్..?

**పేదల పట్టాలపై ప్రభుత్వం మౌనం ఎందుకు?**

**శ్వేతపత్రం విడుదల చేయాలి..**

**హామీలు ఎక్కడ?:**

**సంకుబాపన అనుదీప్**



**కొత్తగూడెం టౌన్, జూలై 28 ప్రభాతవార్త:** కొత్తగూడెం నియోజకవర్గంలోని వేలాది పేద కుటుంబాలు ఇండ్ల స్థలాల పట్టాల కోసం ఎదురుచూస్తుంటే, జీవో ఎంఎస్ నెం.76 అమలు పూర్తిగా నిలిచిపోయిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సంకుబాపన అనుదీప్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వం వెంటనే జీవో76 అమలుపై శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో76 ద్వారా పేదలకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీకి మార్గం సుగమం చేశామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రక్రియ ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కొత్తగూడెం పేదలకు ఇండ్ల స్థలాలు అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. కార్పొరేషన్ ఎన్నికల సమయంలోనూ అదే హామీ ఇచ్చినా, రెండున్నరేళ్ల గడిచినా ఒక్క స్పష్టమైన ప్రకటన కూడా చేయకపోవడం ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. అలాగే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎన్నికల సమయంలో "100 రోజుల్లో జీవో76 కింద పట్టాలు అందిస్తాం" అని ప్రకటించారని, కానీ ఆ హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు. జీవో76 ప్రస్తుతం అమల్లో ఉందా.. లేక నిలిపివేశారా?, కొత్తగూడెం నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎంతమందికి పట్టాలు పంపిణీ చేశారు?, ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి?, అమలుకు న్యాయపరమైన లేదా పరిపాలనా అడ్డంకులు ఏమైనా ఉన్నాయా?, పేదలకు పట్టాలు ఇచ్చే నిర్దిష్ట గడువు ఎప్పుడు ప్రకటిస్తారు? అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, జీవో 76 అమలుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సంవత్సరాలుగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నిర్దిష్ట గడువులో పట్టాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రంగరాజు రాజేష్, బత్తుల శ్రీనివాస్, అహ్మద్, గుమ్మడి సాగర్, కలకోటి ఐలయ్య, గాదం రాజేందర్, కాసోజు రామాచారి, న్యాయవాది రాధాకృష్ణ, మున్నా, పీకే విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**పాల్గొన్న జీఎం జి.వి. కిరణ్ కుమార్**



**కొత్తగూడెం, జూలై 28 ప్రభాతవార్త:** మహిళలు వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలని సింగరేణి జీఎం (పర్సనల్), వెల్ఫేర్ !! సీఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మూడు నెలలపాటు నిర్వహించే ఉచిత వృత్తి శిక్షణా కార్యక్రమాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఇందులో బాబుక్యాంప్, పోస్ట్ ఆఫీస్ ప్రాంత మహిళలకు టైలరింగ్, ఎంసీ క్వార్టర్స్, సుజాతనగర్ మహిళలకు మగ్గం వర్క్స్, ఎన్కే నగర్ మహిళలకు బ్యూటీషియన్ శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా జి.వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తయిన అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ-హైదరాబాద్ ద్వారా సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకుని తమతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించాలని సూచించారు. అనంతరం 2024-25 సంవత్సరంలో వృత్తి శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎంలు కేసా నారాయణరావు, బి. శివకేశవరావు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ కె. శివకుమార్, వెల్ఫేర్ పీఏ కె. వరప్రసాద్‌రావు, సేవా కోఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రటరీ మాధవీ స్వర్ణలత, సేవా కోఆర్డినేటర్లు మునీలా, పుష్ప, రమాదేవి, అరుణ, పద్మావతి, శిక్షకులు, సేవా సమితి సభ్యులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.




## పంచముఖ అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు

**పాల్వంచ టౌన్, జూలై 28 ప్రభాతవార్త:**



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేతికి శస్త్ర చికిత్స ఆపరేషన్ విజయవంతం అయిన సందర్భంగా మంగళవారం ఖాసీం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు అధ్వర్యంలో పూజలు నిర్వహించారు. రామ్ చరణ్ నిండు నూరేళ్ళ ఆరోగ్యంతో ఉండాలని పాల్వంచ లక్ష్మీ దేవిపల్లిలో బ్రహ్మంగారి గుడి ప్రాంగణంలో ఉన్నటువంటి పంచముఖ అభయాంజనేయ స్వామి గుడిలో, సాయిబాబా గుడి నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖాసిం భాషా హరిష్ ముదు లక్ష్మణ్ సాయి తేజ బాలాజీ మస్తాన్ సతీస్ పురోహితులు రోహిత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు బొగ్గు బ్లాక్‌పై ప్రభుత్వ కుట్ర

**ఏబీకేఎంఎస్-బీఎంఎస్ ఆరోపణలు**

**జెన్కోను వేలంలోకి దింపడం సింగరేణి ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శ**



**కొత్తగూడెం, జూలై 28 ప్రభాతవార్త:** మణుగూరు పీకే ఓసీ-2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం సింగరేణి ప్రయోజనాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్-బీఎంఎస్) రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణకు ప్రోత్సాహం ఇస్తోందని సంఘం కార్యదర్శి పి. మాధవ్ నాయక్ ఆరోపించారు. స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షుడు బి. రామ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణుగూరు పీకే ఓసీ-2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ వేలంలో సింగరేణితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ జెన్కోను కూడా పాల్గొనేందుకు అనుమతించడం సింగరేణికి అన్యాయం చేయడమేనని అన్నారు. గతంలో తాడిచెర్ల-1 బొగ్గు బ్లాక్‌ను జెన్కో పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వల్ల సింగరేణికి భారీ నష్టం వాటిల్లిందని, ఇప్పుడు అదే విధానాన్ని మణుగూరులో అమలు చేయాలని ప్రయత్నించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సింగరేణికి రావాల్సిన బొగ్గు బ్లాకులను ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడం వల్ల సంస్థ భవిష్యత్తుతో పాటు కార్మికుల ఉపాధి కూడా ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం నిజంగా సింగరేణి అభివృద్ధికి కట్టుబడి ఉంటే పీకే ఓసీ-2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే దక్కేలా చర్యలు తీసుకోవాలని, జెన్కోను వేలం ప్రక్రియ నుంచి ఉపసంహరింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి జోక్యం చేసుకుని మణుగూరు పీకే ఓసీ-2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జీవీ కృష్ణారెడ్డి, టి.ఎస్. పవన్ కుమార్, అజ్మీరా వెంకటేశ్వర్లు, మొగిలి పాక రవి, కోదండరాం, శైలేష్, భూపతి రాజు, వీర కుమార్, ఠాకూర్, వీరన్న, నరేష్, జి. మోహన్‌రావు, ఎం. శ్రీనివాస్, సంగం చందర్, అల్లి ప్రకాష్, చంద్రశేఖర్, వడ్డే కాసులు, బి. రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రాజెక్టు పై మాఫియా పంజా....!

**కెనాల్ ను పూడ్చేస్తున్న పెత్తందారులు**

**కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తి స్వాహా**

**సీతారామాను కాపాడుతారా...**

**పూడ్చేస్తారా....?**

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 28:**

వేలకోట్ల రూపాయల ప్రజాధనం వ్యయం తో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు కెనాల్ పై ఇసుక మాఫియా పంజా విసురుతోంది.రారెవరు నాకు అడ్డం,అంతా నా ఇష్టం అంటూ విచ్చలవిడిగా సీతారామ కెనాల్ కరకట్టలపై భారీ లోడుతో ఇసుక లారీలు నాట్యం చేస్తున్నాయి.వీరు చేస్తున్న విధ్వంసకర రవాణా తో కెనాల్ కు రెండు వైపులా నిర్మించిన కరకట్టలు కుంగి పోతున్నాయి.సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చివరి ఆయకట్టు భూమి వరకు సాగు నీరు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశయానికి ఈ మాఫియా గండి కొడుతుంది.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ కరకట్టలపై ఇసుక రవాణాకు ఏ విధంగా అనుమతులు ఇచ్చారు,అసలు అనుమతులు ఉన్నాయా, లేవా అనేది ముఖ్యంగా తేలాల్సిన విషయం.ఇరిగేషన్ ప్రాజెక్టు ఇన్స్ పెక్షన్ రోడ్లపై భారీ వాహనాలతో ఇసుక మట్టి రవాణా చేయటం వంటివి చట్టవిరుద్ధం,నిషిద్ధం,ఈ రవాణా రోడ్లను దెబ్బతీస్తుందని చట్టమే చెబుతుండగా విచ్చలవిడిగా దర్జాగా రవాణా చేస్తున్న వీరిని



వెనుక నుండి ప్రోత్సహిస్తున్నదెవరనేది తెలియాల్సి ఉంది. దురదృష్టవశాత్తు ప్రాజెక్టు గేట్ల వద్ద మరమ్మత్తులు ఏర్పడ్డ పరిస్థితుల్లో ఆ ప్రదేశానికి చేరుకోవటానికి, భారీ యంత్రాలు వెళ్లి మరమ్మత్తులు చేయటానికి కనీసం రహదారి లేని దుస్థితి ఈరోజు ఏర్పడింది. ఇటువంటి పెను ప్రమాదం ఏర్పడినప్పుడు జరిగే ప్రాణ ఆస్తి నష్టానికి కారణం ఎవరు,అసలు అనుమతి లేకుండా రోడ్లను వాడితే ఇరిగేషన్ శాఖ అధికారులు జరిమానా విధించవచ్చు, వాహనాలను సీజ్ చేయవచ్చు కానీ ఈ రోజు వరకు అటువంటి పరిస్థితులు ఏమీ కనపడట్లేదని,వారి కనుసనల్లోనే నడుస్తుందనే అనుమానం కూడా స్థానిక రైతులు వెలిబుచ్చారు. అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని,స్వయంగా రైతులమే లారీలను అడ్డుకున్నానన్నారు.కరకట్టలను ఒక్కోచోట మీటర్ లోతు తవ్వి పై నున్న సిల్ట్ మొత్తాన్ని సీతారామ కెనాల్ వారిదే అన్నట్లు ప్రాజెక్టు కెనాల్ లోకి నెడుతున్నారని, ఇసుక రవాణాకు రాజమార్గాలు



వేసుకుంటున్నారని,ఈ రైతుల ప్రాజెక్టును ప్రభుత్వం,మంత్రులు నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తుంటే కెనాల్ ను పూడ్చే అధికారం వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు.అధికారులు సీతారామ ప్రాజెక్టు ను కాపాడుతారో లేదా పూడ్చివేసే వారికి మద్దతు నిస్తారో తేల్చుకోవాలని,వారి వల్ల కాని పక్షంలో ఈ ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన మేమే కాపాడుకుంటామని రైతులు హెచ్చరించారు.ఇక్కడ ఇంకొక విషయమేమిటంటే ఇసుంటా రమ్మంటే ఇల్లంతా నాదే అన్నట్లు కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తిని అక్రమంగా తరలిస్తూ పెత్తందారులు కోట్లు గడిస్తున్నారు.సీతారామ ప్రాజెక్టు కెనాల్ తవ్వకం ద్వారా వచ్చినటువంటి మట్టి,రాయి అక్రమంగా తరలుతుందని స్వయంగా అధికారులే చెప్పడం కోసం కొస మెరుపు.ఈ అక్రమాలకు అధికారులు ఫుల్ స్టాప్ పెట్టాలని రైతులు కోరుతున్నారు




## విద్యుత్ షాక్ గుర్తై యువకుడు మృతి

**.పినపాక, ప్రభాత వార్త, జులై 28.**



విద్యుత్ షాక్ గుర్తై రాజస్థాన్ కి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఏడుళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్డు లో వారపుసంత ప్రతి మంగళవారం సాయంత్రం నిర్వహిస్తారు.ఈ నేపద్యంలో ఎప్పటిలాగే సంతలో ఫలుదా ఐస్ క్రీమ్ అమ్మే శ్యామ్ లాల్ (24) తన వాహనంలో ఐస్ క్రీమ్ అమ్మే తన టాటా ఏసీ వాహనాన్ని సంతలో తీసుకువచ్చి వాహనంలో అమర్చిన ఇన్వేటర్ నుంచి విద్యుత్ లైట్లకు సరఫరా ఇచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గుర్తై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. స్పందించిన స్థానికులు 108 వాహనంకు సమాచారం ఇవ్వడంతో వైద్య సిబ్బంది ప్రధమ చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం అందించే క్రమంలో మణుగూరు ప్రభుత్వ అస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యంలో మరణించినట్లు తెలిపారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సింగరేణి సేవలు సకాలంలో అందించాలి: ఏజీఎం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28:**

సింగరేణి కార్మికులకు, మాజీ ఉద్యోగుల కుటుంబాలకు పర్సనల్, సంక్షేమ విభాగాల ద్వారా అందించే సేవలను సకాలంలో పూర్తి చేయాలని అడిషనల్ జనరల్ మేనేజర్ (పర్సనల్) ఎస్. రమేష్ అన్నారు . మంగళవారం మణుగూరు జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియా పర్సనల్, సంక్షేమ అధికారులు, మినిస్ట్రియల్ స్టాఫ్‌తో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2025లో గైర్హాజరైన, ఇతర కారణాల వల్ల చార్జిషీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైరీలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కారుణ్య



నియామకాల ప్రక్రియను వేగవంతం చేయడం, ఆర్‌టిఐ సమాచారాన్ని అందించడం, కోర్టు కేసులను వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయడం మరియు పదవీ విరమణ బెనిఫిట్స్ (సిఎంపిఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ) క్లెయిమ్‌లను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.

అలాగే కార్మికుల ఉచిత వైద్య పుస్తకాల డిజిటలైజేషన్ కోసం ఫోటోలు, ఆధార్ వివరాలను సేకరించి ఎస్ఏపీ లో అప్‌లోడ్ చేయాలని, అర్హులైన ఉద్యోగులకు షెడ్యూల్ ప్రకారం ప్రమోషన్లు అందించాలని తెలిపారు. కార్పొరేట్ సాలరీ అకౌంట్లు, క్వార్టర్ల డిజిటలైజేషన్, కొత్త ఉద్యోగులకు సిఎంపిఎఫ్ నంబర్ల కేటాయింపు ప్రక్రియలను వేగవంతం చేయాలని అన్నారు.సిబ్బంది నిబద్ధత, పారదర్శకతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యామ్ ప్రసాద్, సీనియర్ పిఓలు కే. శ్రీనివాస్, వి. రామేశ్వర రావు, డి. నరేష్, సంక్షేమ అధికారులు చంద్రకిరణ్, వంశీ కృష్ణ, సాయి మోనిక, ఏరియా సూపరింటెండెంట్లు, మినిస్ట్రియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో పడి వ్యవసాయ కూలి మృతి

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 28:**



మండల పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన కలివేటి వెంకటేశ్వర్లు (54) ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లారు. అనంతరం సాయంత్రం గోదావరి నది పరివాహక ప్రాంతానికి బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు గోదారిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి పెద్ద కుమార్తె ఇర్పా రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం ఏఎస్ఐ సూర్యరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .

## శరవేగంగా మారెళ్ళపాడు పంప్ హౌస్,పైప్ లైన్ నిర్మాణం

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 28:**

సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక భాగమైన మారెళ్ళ పాడు పంప్ హౌస్ నిర్మాణ పనులు పైపులైన్ నిర్మాణం శరవేగంగా జరుగు తుంది, ఆగస్టు 15వ తారీకు ప్రారంభించడానికి అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తున్నారు.అశ్వాపురం మండలంలోని సీతారామ ప్రాజెక్టు లో కీలక భాగం మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం. పినపాక నియోజకవర్గం లో 16,500 ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు కుడి కాలువ పైప్ లైన్, అదనపు పంప్ హౌస్ లో నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇటీవల మారెళ్ళ పాడు ప్రాజెక్టును సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగస్టు 15 కల్లా నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాలతో అధికారులు పంప్ హౌస్ నిర్మాణం,మోటార్లను ఏర్పాటు చేయుట, పైప్ లైన్ ఏర్పాటు వంటి పను లను వేగవంతంగా పూర్తి చేస్తున్నారు .అనుకున్నది అనుకున్నట్టుగా జరిగితే ఆగస్టు 15వ తారీఖున మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం





ప్రారంభించే అవకాశం ఉంది.ఈ పథకం ద్వారా తరలించే గోదావరి జలాలు తుమ్మలచెరువుకు చేరుకుంటాయి.తద్వారా తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలోని కుందారం, చదలవాడ, ఊరవాయ కాలువల కింద ఉన్నటువంటి సుమారు ఆరువేల ఎకరాల సాగు భూములకు సాగు నీరు అందనుంది.

## అభివృద్ధి, ప్రజా సమస్యలపై అధికారుల సమావేశం.

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 28:**

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతువేదికలో మండల



స్పెషల్ ఆఫీసర్, ఐటీడీఏ భద్రాచలం ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ చందన ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్‌లు హాజరయ్యారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను ప్రత్యేక అధికారిణికి వివరించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ముత్యాలరావు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఓసీ 2 డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28:**

మణుగూరు ఏరియా ఓసి2 డీప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను వెంటనే సింగరేణి సంస్థకే కేటాయించాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా హెచ్చరించారు. మంగళవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో జంగం మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన పినపాక నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.స్థానిక ప్రజలు భూములు, ఇళ్లు త్యాగం చేసి సింగరేణి అభివృద్ధికి తోడ్పడ్డారని, అలాంటిది బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేయడం సరికాదన్నారు. దీనివల్ల సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మణుగూరులో సింగరేణిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 10 వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని గుర్తుచేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి మణుగూరు ఓసి ఎక్స్‌టెన్షన్‌కు అనుమతులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, కమటం వెంకటేశ్వరరావు, ముప్పా వెంకటేశ్వరరావు, దుర్గ్యాల సుధాకర్, వై. రాంగోపాల్, గడ్డం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యా నాణ్యతే లక్ష్యం

**. ప్రభుత్వ జూనియర్ కళాశాలలపై డీఐఈఓ ప్రత్యేక దృష్టి-**

ఇల్లందు, జులై 28, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ డీఐఈఓ హెచ్. వెంకటేశ్వరరావు మంగళవారం ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు, పరిపాలనా వ్యవస్థ, బోధనా తీరును సమీక్షించారు. కళాశాల అభివృద్ధికి అడ్మిషన్ల పెంపు, మెరుగైన ఫలితాల సాధనే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని అధ్యాపకులకు సూచించారు. తనిఖీలో భాగంగా తరగతి గదులను సందర్శించిన డీఐఈఓ బోధనా విధానాన్ని పరిశీలించడంతో పాటు హాజరు రిజిస్టర్లు, కళాశాల రికార్డులు, అడ్మిషన్ వివరాలు, పరిపాలనా అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో ప్రతి అర్హ విద్యార్థికి ప్రభుత్వ కళాశాలలో ప్రవేశం కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. యుడైస్ వివరాలను సకాలంలో పూర్తి చేసి విద్యా పరిపాలనలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన బోధనే బలమైన పునాదని పేర్కొన్న ఆయన, మెరుగైన ఫలితాల కోసం ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని, క్రమశిక్షణతో బోధన కొనసాగించాలని సూచించారు. కలెక్టర్ సహకారంతో కెమిస్ట్రీ, బోటనీ అధ్యాపకుల నియామకం పూర్తయిందని, ఈ విద్యాసంవత్సరంలో కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమైన డీఐఈఓ సమయపాలన, క్రమశిక్షణ, సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసుకోవడం, ఉపాధ్యాయుల బోధనను శ్రద్ధగా



వినడం విజయానికి మార్గమని వివరించారు. సమయాన్ని గౌరవించే విద్యార్థినే విజయం గౌరవిస్తుంది. మీ విజయం మీ కుటుంబానికే కాకుండా కళాశాలకు కూడా గర్వకారణం కావాలిఅని ప్రోత్సహించారు. యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించిన ఆయన, విద్య మాత్రమే వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందని చెప్పారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో కళాశాల ప్రిన్సిపాల్ భాను ప్రసాద్, ఏజీఎంఓ కాలం ప్రసాదరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యా నాణ్యత పెంపు, ప్రభుత్వ కళాశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ ఆకస్మిక తనిఖీ ప్రాధాన్యం సంతరించుకుంది.

# మెనూ పాటించరు... చదువులో రాణించరు...?

**ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల(ఓల్డ్)లో విద్యార్థినుల అవస్థలు**

**హెచ్‌ఎం, వార్డెన్ ఒక్కరే కావడం నిర్లక్ష్యానికి కారణమా..?**

ఇల్లందు, జులై 28, ప్రభాతవార్త:

గిరిజన విద్యార్థినులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, సురక్షిత వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలను నిర్వహిస్తున్నప్పటికీ, ఇల్లందు పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల (ఓల్డ్)లో పరిస్థితులు ఆ లక్ష్యాలకు భిన్నంగా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెనూ అమలులో నిర్లక్ష్యం, విద్యార్థినుల చదువులపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, పరిపాలనా లోపాలు విద్యార్థినుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలను ప్రభుత్వంపై నమ్మకంతో ఆశ్రమ పాఠశాలలో చేర్పించామని, కానీ వారికి అందాల్సిన సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థినుల ఆరోగ్యం, విద్య రెండింటినీ సమానంగా చూడాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.- విద్యార్థినుల చదువులపై నీలి నీడలుప్రభుత్వం గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు వెచ్చిస్తూ ఆశ్రమ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించాలని ఆదేశిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఆ లక్ష్యాలు ఎంతవరకు అమలవుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొంతమంది తల్లిదండ్రుల ఆరోపణల ప్రకారం, పాఠ్యాంశాల బోధనపై ఆశించిన స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థినుల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని అంటున్నారు.




విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు, పరీక్షల ప్రణాళిక, బలహీన విద్యార్థులపై అదనపు శ్రద్ధ వంటి అంశాల్లో మరింత దృష్టి అవసరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.- మెనూ పాటించరు... పౌష్టికాహారం ఎక్కడ..?ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు వారానికి ఒక నిర్దిష్ట మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే, ఈ పాఠశాలలో మెనూ ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా భోజనం అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గోడలపై మెనూ పట్టికలు కనిపిస్తున్నప్పటికీ, వాటి అమలు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని తల్లిదండ్రులు చెబుతున్నారు. పెరుగుతున్న వయస్సులో ఉన్న బాలికలకు పౌష్టికాహారం అత్యంత అవసరమని, ఆ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని వారు కోరుతున్నారు.- హెచ్‌ఎం, వార్డెన్ ఒక్కరే కావడం నిర్లక్ష్యానికి కారణమా..?ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు, వార్డెన్ బాధ్యతలు ఒకే అధికారి నిర్వహిస్తున్నారనే సమాచారం ఉంది. ఒకే వ్యక్తిపై రెండు కీలక బాధ్యతలు ఉండటంతో పరిపాలన, విద్యా పర్యవేక్షణ, హాస్టల్ నిర్వహణపై పూర్తి స్థాయిలో దృష్టి సారించడం కష్టమవుతోందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక వార్డెన్‌ను నియమించడం లేదా అదనపు సిబ్బందిని అందుబాటులోకి తీసుకురావడం అవసరమని తల్లిదండ్రులు సూచిస్తున్నారు.- గత విద్యా సంవత్సరంలోనూ హెచ్‌ఎంపై అనేక ఆరోపణలుగత విద్యా సంవత్సరంలో కూడా పాఠశాల నిర్వహణపై పలు ఆరోపణలు వచ్చినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. అయితే వాటిపై సంబంధిత అధికారులు ఏ చర్యలు తీసుకున్నారు? సమస్యలు పరిష్కరించబడ్డాయా? అనే విషయాలపై స్పష్టత లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఆరోపణలు వాస్తవమా? కాదా? అన్నది సంబంధిత శాఖ సమగ్ర విచారణ ద్వారా తేల్చాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక విద్యార్థినుల భవిష్యత్తు అంధకారంఆశ్రమ పాఠశాలల్లో తరచూ తనిఖీలు నిర్వహించి విద్యా ప్రమాణాలు, ఆహార నాణ్యత, హాస్టల్ నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థినుల సమస్యలను పరిశీలించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ నిరంతరంగా ఉంటేనే లోపాలను సరిదిద్దే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థినులు భయపడకుండా తమ సమస్యలను చెప్పుకునే వాతావరణం కల్పించాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించే వ్యవస్థ ఉండాలని కోరుతున్నారు.- పిఓ సాబ్ జర నజర్ పెట్టగలరు..!!ఈ ఆరోపణల నేపథ్యంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడీఏ) ప్రాజెక్టు అధికారి (పీఓ), గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు వెంటనే పాఠశాలను తనిఖీ చేసి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని తల్లిదండ్రులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మెనూ అమలు, విద్యా ప్రమాణాలు, హాస్టల్ నిర్వహణ, విద్యార్థినుల సంక్షేమంపై ప్రత్యేక విచారణ చేపట్టి లోపాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# తల్లాడ వి డి సి కమిటీ చైర్మన్ రెడ్డెం రామకృష్ణారెడ్డి

తల్లాడ జులై 28: ప్రభాతవార్త

తల్లాడ మేజర్ పంచాయతీ వి డి సి కమిటీ చైర్మన్గా నారాయణపురంకు చెందిన రెడ్డి రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. పాలకవర్గం మంగళవారం సమావేశమై రామకృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు సౌమ్యుడిగా పేరున్న రామకృష్ణారెడ్డిని గంగా అనూహ్యంగా వీడిసి కమిటీ చైర్మన్ ఎంపిక చేయడంలో టిఆర్ఎస్ నాయకత్వం వ్యూహాత్మకంగా రామకృష్ణారెడ్డిని సమావేశ అనంతరం పాలక ప్రతిపక్ష వార్డు సభ్యులు సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఆరు గ్రామ సమాఖ్య భవనాలు నిర్మించడం కోసం సమావేశం తీర్మానించింది ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డిని ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు పంచాయతీ



సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి ఇన్చార్జి ఎం పి ఓ ఆర్ హరికృష్ణ వార్డు సభ్యులు శ్రీనివాస్ రాజు షేక్ కమల్ తోపాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు




## చదువు ప్రతి బిడ్డ హక్కు

**విద్య, ఆటలు, పోషకాహారం పై అవగాహన**



ఇల్లందు అర్బన్, జూలై 28, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇల్లందు మండలం విజయలక్ష్మినగర్ గ్రామపంచాయతీలో బాలల గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో పిల్లలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి బిడ్డ విద్యార్థిగా ఉండాలని, చదువు వారి ప్రాథమిక హక్కు అని అన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదువుకోవాలని, అదే సమయంలో ఆటలపై ఆసక్తి చూపాలని సూచించారు. ఆటలు మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య కోసం వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తున్నాయని, వాటిని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహారం అందింపుపై దృష్టి రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పోషకాహారం అందిస్తోందని చెప్పారు. అలాంటి పిల్లలను గుర్తించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్, ఉప సర్పంచ్ రేణుక, వార్డు సభ్యులు హరిసింగ్, సదా, సౌజన్య, కళావతి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పౌర సేవల వేగం, ఆధునిక మౌలిక వసతులపై మున్సిపల్ బృందానికి శిక్షణ



ఇల్లందు అర్బన్, జూలై 28, ప్రభాతవార్త :

పట్టణాల సమగ్ర రూపాంతరం, పౌర సేవల వేగవంతమైన అమలు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం, సీడీఎంఏ సంయుక్తంగా నిర్వహించిన మున్సిపల్ ప్రజాప్రతినిధుల ప్రత్యేక శిక్షణా తరగతులు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ముగిశాయి. ఈ శిక్షణకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్, వైస్ చైర్మన్ పెండ్యాల రాజు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు. శిక్షణలో భాగంగా తడిపొడి చెత్త నిర్వహణ, ప్రతి ఇంటి నుంచి క్రమం తప్పకుండా చెత్త సేకరణ, డీఆర్సీసీ కేంద్రాల్లో శాస్త్రీయ పద్ధతిలో ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. పట్టణ ప్రణాళిక, ఆధునిక రహదారులు, కాలువలు, మురుగునీటి నిర్వహణపై ఇంజనీరింగ్ మెళకువలు వివరించారు. మున్సిపల్ స్వయం సమృద్ధి కోసం వార్డుల వారీగా ఇంటి పన్ను, నీటి పన్ను, వ్యాపార పన్నుల వసూళ్లను పెంచే వ్యూహాలపై చర్చించారు. గచ్చిబౌలిలో నేర్చుకున్న ఆధునిక పాలన పద్ధతులు, సాంకేతికతను ఇల్లందులో అమలు చేసి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ పాలకవర్గం తెలిపింది. ఈ శిక్షణలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రావు, కౌన్సిలర్లు సైదుమియ, చిల్లా భారతి, రాధా, గోపగాని రాజు, రేఖ స్వరూప, గందే పద్మ, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి, రంప రమ్య, నిరుడు ఉపేంద్ర, సోని బాయి, ఉల్లింగా విజయలక్ష్మి, ఎం.డి. జాఫర్, నీలపు రమేష్, కొర్లపాటి శివ కిరణ్, కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, పర్రే స్వర్ణలత పాల్గొన్నారు.

# జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**దమ్ముపేట రూరల్ జూలై 28 ప్రభాతవార్త**

:ఆగస్టు 10 న జరిగే రైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.పుల్లయ్య పిలుపునిచ్చారు. మండలపల్లి సుందరయ్య భవన్లో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదేశీ ,స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతుందని, ఆ విధానాలను తిప్పుకొడుకు స్వతంత్ర స్ఫూర్తిని కాపాడుకుందాం



అని అందుకు క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10 న జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్రం ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తూ, కార్మికులను కాల రాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ ల ద్వారా 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచే అవకాశం కల్పించిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, వ్యతిరేకంగా ఐక్య పోరాటమే మార్గమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిల్లి నాయుడు, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎం. మోహన్ రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, సత్యవతి, జ్యోతి, జయ, విజయలక్ష్మి, శారద, అరుణ, మల్లేశ్వరి, శ్రీదేవి, రావులమ్మ, రామలక్ష్మి ,కొప్పుల శ్రీను పాల్గొన్నారు.

# జైలు భరోను విజయవంతం చేయాలి

**దమ్ముపేట, జూలై 28 ప్రభాతవార్త**

ఎందరో స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వతంత్రాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం విదేశీ స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతుంది అని ఆ విధానాలను తిప్పికొడుతూ స్వతంత్య్ర స్ఫూర్తిని కాపాడుకుందాం అందుకు క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలపల్లి సుందరయ్య భవన్లో సిఐటియు,రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తూ కార్మిక హక్కులను కాలు రాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్ల అమలు ద్వారా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే అవకాశం కల్పించారని, ఉద్యోగ భద్రతను బలహీనపరిచారని సమ్మె హక్కు పై ఆంక్షలు విధించారు అని విమర్శించారు. కార్మిక సంఘాల గుర్తింపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కఠిన తరం చేసి హైర్ అండ్ ఫైర్ విధానంతో కార్మికులను ఎలాంటి నోటీసు లేకుండా తొలగించే పరిస్థితి తీసుకువచ్చారని చెప్పారు. ఈ లేబర్ కోడ్లను పూర్తిగా ఉపసంహరించుకునే వరకు పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు. వ్యవసాయ రంగంపై కూడా కేంద్రం విధానాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. దేశీయ రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు



ఆర్థికంగా నష్ట పోతున్నారని చెప్పారు. క్విట్ ఇండియా ఉద్యమం దేశాన్ని విదేశీ పాలన నుంచి విముక్తి చేసినట్టే నేడు కార్పొరేట్ ఆధిపత్యం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటమే మార్గమని అందుకు ఆగస్టు 10న నిర్వహించే రాష్ట్రవ్యాపిత జైలు భరో కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు, కష్టజీవులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మురహరి రఘు, పిల్లి నాయుడు, రామ్మోహన రావు, పిట్టల అర్జున్ దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్స్ సమస్యలు పరిష్కరించాలి

**అశ్వారావుపేట అర్జున్ ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్స్, ప్రైవేట్ మోటార్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం అశ్వారావుపేట కేంద్రంలోని ఆర్టీఏ ఆఫీస్ వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ మోటార్ వర్కర్స్ సమస్యలు తీర్చాలంటూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు ఇస్తున్న 12000/ ను తక్షణమే విడుదల చేయాలని, ఆర్టీఏ ఆఫీసులో ఆటోలకు రేడియం స్టిక్కరింగ్ మినహాయించాలని, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ను తక్షణమే ఏర్పాటు



చేయాలని, ఓలా ఉబర్ రాపిడో స్థానంలో ప్రభుత్వమే ఒక యాప్ ను తీసుకురావాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆటోలకు ఈ చలాన్ ను మినహాయించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో డ్రైవింగ్ లైసెన్స్ సారధి వాహన పోర్టల్ లో ఆటో లైసెన్స్ ను కొనసాగించాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచాలి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.. అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్, ప్రైవేట్ డ్రైవర్ల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు షేక్ అబ్బాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ,ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు పటాన్ జలాల్, ఏఐటియుసి మండల నాయకులు దోమల అనిల్, ముత్తు, బస్టాండ్ ఆటో సెంటర్ యూనియన్ వెంకటేశ్వరరావు, ప్రవీణ్, వెంకన్న, మురార్జీ, రింగ్ రోడ్ సెంటర్ ఆటో యూనియన్ రామకృష్ణ, రాంబాబు ,హరి, మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పాసులపై టోల్ టాక్స్, సెస్‌లు తొలగించండి

### ఆర్టీసి ఆర్ ఎం కి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా నేతల వినతి

**ఖమ్మం: ప్రభాతవార్త**

వర్కింగ్ జర్నలిస్టుల స్టేట్ కన్సెషన్ పాసులపై టీజీఎస్ ఆర్టీసీ అదనంగా వసూలు చేస్తున్న టోల్ టాక్స్, సెస్సులను వెంటనే తొలగించాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) డిమాండ్ చేసింది. నిబంధనల మేరకు బేసిక్ చార్జీల్లో 1/3 (సుమారు 33.3 ) మాత్రమే వసూలు చేయాల్సి వుండగా, టోల్ టాక్స్, సెస్సులు కలిపి 50 నుండి 60 శాతం వరకూ ఛార్జీలు వసూలు చేయడం సరైంది కాదని పేర్కొంది. మంగళవారం డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, నాగరాజు దేవర, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్, ప్రెస్ క్లబ్ ఇంచార్జి కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబ రావు, గోగుల నారాయణరావు, కె. ప్రసాద రావు, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్, సీనియర్ జర్నలిస్ట్ ఆరిక కిరణ్ కుమార్లు ఖమ్మం రీజనల్ మేనేజర్ ఏ. సరిరామ్ కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల స్టేట్ కన్సెషన్ పాసులపై అదనంగా విధిస్తున్న టోల్ టాక్స్, సెస్సుల వల్ల జర్నలిస్టులు ఆర్థిక భారానికి గురవుతున్నారని యూనియన్ ప్రతినిధులు ఆర్.ఎం దృష్టికి తెచ్చారు. ఈ అదనపు భారాన్ని ఏ రూపంలో వసూలు చేసినా, తక్షణమే రద్దు చేయాలని కోరారు. స్టేట్ కన్సెషన్ పాసులపై ఆర్టీసీ అదనంగా వసూల చేస్తున్న టోల్ టాక్స్, సెస్సుల వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతోందని పేర్కొన్నారు. రీజనల్ మేనేజర్ ఏ. సరి రామ్, ఈ సమస్యను ప్రభుత్వం, కార్పొరేషన్ పెద్దల దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. డబ్ల్యూజేఐ ప్రతినిధులు ఇచ్చిన వినతి పత్రాన్ని ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. ఖమ్మం నుండి కోదాడ, కోదాడ నుండి ఖమ్మానికి రాత్రి 9 గంటల ప్రాంతంలో ఒక ఆర్టీసీ బస్సు ను నడపాలని డబ్ల్యూజేఐ ప్రతినిధులు కోరగా . ఈ సమస్యపై కూడా సానుకూలంగా స్పందించిన రీజనల్ మేనేజర్ తగిన చర్యలు తీసుకుంటామని డబ్ల్యూజేఐ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.




## వివాదాస్పద భూముల పత్రాలు పరిశీలించిన ఆర్డీవో

**దమ్ముపేట రూరల్ జూలై 28 ప్రభాతవార్త**

:దమ్ముపేట మండలంలో వివాదాస్పద భూముల పత్రాలను పాల్వంచ ఆర్డీఓ మధు దమ్ము పేట తాహసిల్దార్ కార్యాలయంలో పరిశీలించారు. దమ్ముపేట రెవెన్యూ పరిధిలోని నల్లకుంట గ్రామంలో సర్వే నెంబర్ 273 లోగల వివాదం సాగుతున్న ఇరువర్గాలకు చెందిన భూపత్రాలను ఆయన నిశితంగా పరిశీలించారు. ఇవే కాక స్పెన్షన్ కు గురైన తాహసిల్దార్ రామ్ నరేష్ పనిచేసిన సమయంలో ముష్టిబండ రెవెన్యూ పరిధిలో ఎన్ని భూమార్పులు జరిగాయో పూర్తిస్థాయిలో వివరాలు తీసుకున్నారు. కాగా ముష్టిబండ భూ వ్యవహారాలలో గిరిజనేతరుల మధ్య జరిగిన లావాదేవీలను కలెక్టర్ కు నివేదించి జరిగిన మార్పులను రద్దు చేసే దిశగా ఆర్డీఓ ఉన్నట్లు రెవెన్యూ వర్గాల ద్వారా తెలిసింది.

## వివాదాస్పద భూములను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



**దమ్ముపేట, జూలై 28, ప్రభాతవార్త**

మండల కేంద్రం పరిధిలోని సర్వే నంబర్ 273/1 లో ఉన్న వివాదాస్పద భూములను మంగళవారం దమ్ముపేట తాసీల్దార్ అండర్ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్) రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ భూములపై యాజమాన్య హక్కులకు సంబంధించి ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందిన దరఖాస్తుల నేపథ్యంలో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఈ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. వివాదాస్పద భూమిని పరిశీలించేందుకు అధికారులు వస్తున్నారన్న సమాచారంతో దమ్ముపేట మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు విచారణ ప్రదేశానికి చేరుకున్నారు. దశాబ్దాలుగా ఈ భూములను గట్ల సర్వేశ్వరరావు, మల్లా కమల, జంగాల వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ గోళ్ల వెంకటేశ్వర్లు, గోళ్ల సీతారావమ్మ, బొగ్గం శివ, బొగ్గం గ్రేసుమని తదితరులు సాగు చేసుకుంటున్నారని, వారే అసలైన హక్కుదారులని విచారణ అధికారుల ముందు స్థానిక రైతులు సాక్ష్యాలు చెప్పారు.ఈ సందర్భంగా సాగులో ఉన్న రైతులు సైతం తమ వద్ద ఉన్న న్యాయపరమైన ఆధారాలు, రికార్డులను అధికారులకు సమర్పించారు. క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించి, రైతుల వద్ద ఉన్న పత్రాలను తీసుకున్న అనంతరం తాసీల్దార్ మాట్లాడారు. ఈ భూమికి సంబంధించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను, వివరాలను నమోదు చేసుకున్నామని ఆయన తెలిపారు. రైతులు అందజేసిన పత్రాలతో పాటు, ఇరువర్గాల రికార్డులను పారదర్శకంగా విచారించి జిల్లా కలెక్టర్‌కు వాస్తవాలతో కూడిన సమగ్ర నివేదికను అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్, సర్వేయర్ పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం చుక్కాలబోడు స్టేజ వద్ద లారీ ఆఫీస్ సమీపంలో గంజాయి సేవిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు టేకులపల్లి ఎస్సై తిరుపతి వివరాలు ప్రకారం టేకులపల్లి కి చెందిన గుహలోత్ గణేష్ గుగులోత్ గణేష్ తండ్రి శంకర్ అను వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి భద్రాచలం కోర్టులో హాజరు పరిచి రిహాబిటేషన్ సెంటర్ కు తరలించినట్లు తెలిపారు



# వైరా 100 పడకల హాస్పిటల్ సమస్యలను పరిష్కరించాలి

**ఎండి ఫిజీషియన్, ఆర్థోపెడిక్ డాక్టర్లను నియమించాలి.**

**డిప్యూటేషన్ పై పంపిన డాక్టర్లను తిరిగి ఇక్కడే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి.**

**వంద పడకల నూతన భవనాన్ని వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలి.**

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్**

**సిపిఎం సర్వేలో అనేక సమస్యలు వెల్లడి.**

వైరా టౌన్ జులై 28 (ప్రభాతవార్త)

వైరా నియోజకవర్గం కేంద్రంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి సమస్యలతో సతమతం అవుతుందని, సిపిఐ(ఎం) సర్వేలో వెలుగులోకి వచ్చిన అనేక సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా



వీరభద్రం డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం బృందం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి, పట్టణ నాయకులు కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, ఒర్సు సీతారాములు కలిసి ఆసుపత్రిని సందర్శించారు. రోగులను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇక్కడ పని చేయాల్సిన ఎండి ఫిజీషియన్ డాక్టర్, హోమియో డాక్టర్లను జిల్లా అధికారులు ఇక్కడి ప్రజలకు వైద్యం సేవలు అందించకుండా డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాల పంపించడం సరైనది కాదని, వెంటనే జిల్లా అధికారులు డిప్యూటేషన్ పై పంపించిన డాక్టర్లను తిరిగి ఇక్కడ ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్థోపెడిక్ విభాగం డాక్టర్ తో పాటు తగిన స్థాయిలో సిబ్బందిని నియమించాలని కోరారు. వైద్య బృందానికి, రోగులకు కనీసం మరుగుదొడ్ల సౌకర్యం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాల నుండి నత్త నడకన నడుస్తున్న 100 పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల వ్యాధులకు తగిన స్థాయిలో మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు. ఆస్పత్రిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం, అధికారులు స్పందించి పరిష్కారించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.




## సింగరేణిలో హౌసింగ్ పీడీ పర్యటన

సింగరేణి, జూలై 28: ప్రభాతవార్త



సింగరేణి మండలంలో హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా సింగరేణి మండలానికి ప్రభుత్వం నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేసిన నేపథ్యంలో ప్రతిపాదిత నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. స్థానిక హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) జాగ్రం హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈలు)తో కలిసి నిర్మాణ స్థలాన్ని సందర్శించి, భవన నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, సౌకర్యాలను పరిశీలించారు. ఈ నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 2.25 కోట్లు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన పీడీ శ్రీనివాస్ గారు, పనుల నాణ్యత, పురోగతిపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్ డీఈఈ జాగ్రం ఎంపీడీవో పద్మ తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీవో రవీంద్ర ప్రసాద్ హౌసింగ్ ఏఈలు నాగేంద్ర స్వప్న తదితర అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం

**ప్రతి ఒక్కరు సేవా భావాన్ని పెంపొందించుకోవాలి**

**లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ కాపా మురళి కృష్ణ**

**విప్పలమడకకు ఫ్రీజర్ బాక్స్ వితరణ**

వైరా టౌన్ జులై 28 (ప్రభాతవార్త)

సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే వైరా లయన్స్ క్లబ్ లక్ష్యమని ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్, కాంగ్రెస్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాపా మురళికృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాపా మురళీకృష్ణ జన్మదినం సందర్భంగా వైరా మండలంలోని విప్పలమడక గ్రామానికి మంగళవారం ఫ్రీజర్ బాక్స్ ను ఉచితంగా ఇచ్చారు. అదేవిధంగా విప్పలమడక గ్రామంలోని ఎస్సీ స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన చేతిపంపును, ఫ్రీజర్ బాక్స్ భద్రపరిచేందుకు నిర్మించిన గదిని కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా



మేడా సంపత్ అధ్యక్షతన జరిగిన సభలో కాపా మురళీకృష్ణ ప్రసంగించారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విప్పలమడక గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామాజిక సేవతోనే మానవక జన్మకు సార్ధకత లభిస్తుందని చెప్పారు. తన జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విప్పలమడకలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందుగా గ్రామంలోని సిఎస్ఐ చర్చిలో మురళీకృష్ణ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామస్తులు మురళీకృష్ణకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా జిఈటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, ఎల్సిఎఫ్ఐ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్, రీజనల్ సెక్రెటరీ వై బుచ్చిరామారావు, మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జానుపాపయ్య, మాజీ ఎంపిటీసీ ఆకుల ప్రసాద్, సోమలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వీరపనేని చెన్నకేశవరావు, ఉప సర్పంచ్ బూర్గు లూర్దమ్మా, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భుమేశ్వరరావు, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యకుడు కొల్లికొండ వీరభద్రరావు, లయన్స్ క్లబ్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు, ఎపూరి రాజారావు చింతలపూడి వెంకటేశ్వరరావు, ఉయ్యూరు రామకృష్ణ, గంగవరపు కిషన్, పువ్వాడ రాము, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, ముత్తమాల దేవానందం, కాశిమాల సామేలు, బూర్గు నందిని, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజర లో సర్పంచ్ అచ్చమ్మ ఆధ్వర్యంలో దోమల నివారణకు చర్యలు

**ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బజర లో సర్పంచ్ అరెమ్ అచ్చమ్మ ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం మంగళవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామం లోని మురికి నీటి గుంటలు, నిల్వ నీరు ఉన్న ప్రాంతాల్లో దోమల నివా రణ మందు స్ప్రే చేశారు. వర్షా కాలంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను ని వారించేందుకు ముందస్తుగా ఈ కార్యక్ర మం నిర్వహించినట్లు సర్పంచ్ అచ్చమ్మ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాళ్లగూడెం పంచాయతీలో ఎస్ ఐ ఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి

కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్లగూడెం పంచాయతీలో ఎస్ ఐ ఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ మంగళవారం పూర్తి అయింది. పోలింగ్ స్టేషన్ నెంబరు 225 లో మొత్తం ఓటర్లు 1009, పూర్తయిన ఓటర్లు 1003, పెండింగ్ లో ఉన్న ఓటర్లు 6, షిఫ్టింగ్ అ యిన ఓట్లు 107, చనిపోయిన ఓట్లు 47, డబల్ ఉన్న ఓట్లు 15, ఎస్ ఐ ఆర్ ద్వారా మొత్తం గుర్తించిన ఓట్లు 834. సర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన బి ఎల్ ఓ, పంచాయతీ సెక్రెటరీ విజయ్ కుమార్, తాళ్లగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లమోతు వెంక ట నర్సయ్య కు



గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆ దేశాల మేరకు ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని గ్రామంలో పకడ్బందీగా, వి జ య ం వ ం త ం గా నిర్వహించినట్లు నల్లమోతు వెంకట నరసయ్య తె లి పా ర ు. త న ు క ు సహకరించిన గ్రామస్తులు, ఓటర్లకు, రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా ప్రతినిధులకు ఈ సం దర్భంగా వెంకట నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు.



# డిసీ ఆదేశాలు మూతబడ్డ బెల్ట్ షాపులు

... మద్యం కోసం రోడ్లపై తచ్చాడుతున్న మద్యం ప్రియులు...

హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్న మహిళలు

**.... సత్తుపల్లి జూలై 28 ప్రభాతవా ర్త**

గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా ఏరులై పారుతున్న మద్యాన్ని జిల్లాస్థాయి అధికారి ఒకే ఒక్క ఆదేశంతో ఒక్కసారిగా బెల్ట్ షాపులన్నీ మూతపడ్డాయి. ఇదేదో వింతఅనిపించవచ్చు వాస్తవంగా ఆశ్చర్యమే. ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సోమిరెడ్డి ఈ బెల్టు షాపులపై కన్నెర్ర జెసి ఆదేశాలు జారీ చేయడంతో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని మొన్నటివరకు విపరీతంగా నడిచిన బెల్టు షాపులు డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాలతో ఏంసూరు, పెనుబల్లి, కల్లూరు, మండలాల్లో బెల్ట్ షాపులుమటుమాయమయ్యాయి. పై మండలాల్లో బెల్ట్ షాపులు ఒక్కసారిగా మూతబట్టంతో ప్రతిరోజు తాగే మద్యం ప్రియులు రోడ్లు వెంట మద్యం కోసం తచ్చాడుతూ నానా అవస్థలు పడుతున్నారు. ఒక విధంగా డిసి ఆదేశాలు పట్ల వంటింటి మహిళలు సైతం ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. పట్టుబడితే రెండు లక్షలు జరిమానా జైలు... మద్యం షాపు యజమానులు బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందని డిసి కఠినంగా ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపు వల్ల ఆకతాయిలు మద్యం తాగి రాత్రులు గొడవలు చేస్తూ గ్రామీణ ప్రజానీకాన్ని నిద్రలు పోకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీని దృష్ట్యా బెల్ట్ షాపులు ఉండటానికి వీల్లేదని డిప్యూటీ కమిషనర్ కఠిన మైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నిబంధనలు దిక్కరించి ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే తమ తనిఖీల్లో పట్టుబడ్డటైతే అట్టివారికి కౌన్సిలింగ్ ఇవ్వటమే కాకుండా 2 లక్షల రూపాయల జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని డిసి ఆదేశాల్లో హెచ్చరికలు జారీ చేశారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఈ కఠినమైన ఆదేశాలతో నిన్న మొన్నటి వరకి నడిచిన బెల్ట్ షాపులు డిసి ఈ ఆదేశాలతో ఒక్క దెబ్బకు బెల్ట్ షాపులు మొత్తం మూతపడ్డాయి. పై మండలాల్లో మూతపడ్డ బెల్ట్ షాపులు తిరిగి తెరవ కొండ చ ూ డ వ ల ని న



బాధ్యత స్థానిక ఎక్సైజ్ శాఖకు మరింత భారం పడినట్లు అయింది. డిసి ఆదేశాలతో మూతబడ్డ బెల్ట్ షాపులను కొనసాగిస్తూ డీసీ ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత స్థానిక ఎక్సైజ్ శాఖపై ఉంది. అంతేకాకుండా ఈ బెల్ట్ షాపులు ఎక్కడైనా తెరుస్తారేమోనని ఎక్సైజ్ శాఖ కంటికి కునుకు లేకుండా నిఘ ముమ్మరం చేయాల్సిన పరిస్థితి ఆ శాఖలో నెలకొంది. ప్రతి గ్రామానికి పదుల సంఖ్యలో ఉన్న బెల్ట్ షాపులు, మండలం కి వందల సంఖ్యలో పై మూడు మండలాల్లో వేల సంఖ్యలో బెల్టు షాపులు మొన్నటివరకు విపరీతంగా కొనసాగాయి. నూతనంగా ఖమ్మం జిల్లా కి బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి బెల్టు షాప్ లపై కన్నెర్ర చేసి తీసుకున్న నిర్ణయానికి, ఈ హఠాత్ పరిణామానికి బెంబేలెత్తి పై మండలాల్లో ఈ బెల్ట్ షాపులు మూతబట్టం ఖమ్మం జిల్లాలోని మద్యం అమ్మకాల్లో నూతన అధ్యాయానికి నాంది పలికి నట్లయిందని పలువురు మేధావులు చర్చించు కుంటున్నారు.

# ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి...

**సత్తుపల్లి జూలై 28 ప్రభాతవా ర**

ఆగస్టు 23 24 తేదీల్లో సత్తుపల్లి లో జరిగే ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా 17 వ మహాసభలు జయప్రదం చేయాలని కార్మిక వర్గం కోసం నిరంతరం పోరాడే ఏఐటియుసినీ ఆదరించాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు మహాసభల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షురాలు డాక్టర్ మట్టరాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లిలో లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లోమంగళవారం మహాసభలు కరపత్రాన్ని విడుదల చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గపరిరక్షణ కోసం ఏఐటీయూసీ అనేక పోరాటాల నిర్వహించిందని మోడీప్రభుత్వంతీసుకొచ్చిన కార్మికకోడులకు



వ్యతిరేకంగా పోరాడాలనిఆమెపిలుపునిచ్చారు. మహాసభల ఆహ్వానసంఘంకార్యదర్శిలు దండు ఆదినారాయణ, నిమ్మటూరు రామకృష్ణ లు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఏర్పడినతర్వాత మొట్టమొదటిసారిగా సత్తుపల్లి జిల్లా మహాసభలుజరుగుతున్నాయని ఈ మహాసభ లో భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించి కార్మిక వర్గ పరిరక్షణ కోసంపోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు వారు తెలిపారు. సత్తుపల్లి పరిసర ప్రాంత ప్రజలు ఈ మహాసభకు సహకరించి ఈ మహాసభలు జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహాసభల చీఫ్ పాటర్న్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లిమార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఆహ్వాన సంఘం కోశాధికారి తడికమళ్ళ యోబూ, గాదే చెన్నకేశవరావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, బీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య ,రాము, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేక విమర్శలా..

## .. రూపేకార్డులు పేరుతో రైతులను దోచుకుంది మీరే...

**సత్తుపల్లి జులై 28 ప్రభాతవార్త**

రాష్ట్రంలోఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిల,సహాయసహకారాలతో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెడుతుంటే కళ్ళుండి చూడలేక కబోది లాగా గత పది ఏళ్లలోచేయనిఅభివృద్ధి నేడు జరుగుతున్న అభివృద్ధి తీరును చూసి ఓర్వలేక సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు పై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేస్తున్న ఆరోపణలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం పత్రికలతో డాక్టర్ మట్ట దయానంద్ మాట్లాడుతూనియోజకవర్గం లో నిరుపేదలైన కుటుంబాలు వారు సొంత ఇల్లు లేక ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న వాళ్లకి గత బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కట్టించిన దాఖలాలు లేవు అని, అలాగే పేదవానికి రుణాలు గాని, ఉద్యోగాలు గాని ఇప్పించిన దాఖలా లేవని ఆయనఅన్నారు. ఇందిరమ్మ పాలనలో నేడు సత్తుపల్లి నియోజకవర్గంలో మొదట దశలోనే 4వేల ఇళ్లకు పైగా పేదవారి సొంతింటి కల ప్రభుత్వం కట్టించి నెరవేర్చటం జరిగిందని, మరలా రెండో దశలో మరో నాలుగు వేలు ఇల్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే నిరుద్యోగులైనయువకులకు ప్రభుత్వ పరంగా పలు శాఖలలో ఉద్యోగ అవకాశాలు తోపాటు నిరుపేదలైన కుటుంబాల వారికి రుణాలు మంజూరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చూడలేక అభివృద్ధి చేసే కాంగ్రెస్ నాయకులు పై నిందలు వేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని సండ్ర తీరుపై డాక్టర్



మట్టా దయానందు ఇరుసుకు పడ్డారు. తల్లాడ మండలంలో గత బిఆర్ఎస్ పాలనలో రూపే కార్డులు పేరుతో రైతులని నిలువునా దోచుకున్నది మీ పార్టీ నాయకులు కాదా అని ఈ సందర్భంగా డాక్టర్ దయానందు గుర్తు చేశారు. నిరుపేదలైనకుటుంబాలను, నిరుద్యోగులను, రైతులను, డ్వాక్రా మహిళలను, విద్యార్థులను, కార్మికులను, తదితర అన్ని వర్గాలకు చెందిన ఎందరినో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ పైన కాంగ్రెస్ నాయకులు పై నిందలు వేస్తున్నందుకు గతఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టారని, ఇకపై పార్టీ పై గానీ నాయకులు పై గాని నిందలు అవాకులు, చవాకులు, పేలితే నియోజకవర్గంలో తిరగనివ్వమని మాజీ ఎమ్మెల్యే సండ్రను డాక్టర్ మట్టదయానంద్విజయకుమార్ హెచ్చరించారు.

# 87 గ్యాస్ సిలిండర్లు పట్టివేత

**కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:** అక్రమంగా సరఫరా చేస్తున్న ఇల్లందుకు చెందిన శ్రీ లక్ష్మీ గ్యా స్,తేజస్విని గ్యాస్ ఏజెన్సీలకు చెందిన 87 సిలెండర్లను జిల్లా సివిల్ సప్లై అధికారి మల్లికార్జునరావు పాత లింగాల గ్రామంలో మంగళవారం దాడులు చేసి 87 సిలెండర్లను స్వాధీనం చేసుకొని సాయి తిరుమల గ్యాస్ ఏజెన్సీకి తరలించారు అనుమతులు లేకుండా గ్యాస్ ఏజెన్సీలు గ్రామాల్లో తిరిగి సిలెండర్ల అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం వినియోగదారుల వద్ద నగదు తీసుకోవాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు అందుబాటులో ఉన్న సాయి తిరుమల ఏజెన్సీ వద్ద గ్యాస్ తీసుకోవాలని పేర్కొన్నారు




## అర్హత గల వారందరినీ ఓటర్లుగా చేర్పించాలి. క్షేత్రస్థాయిలో బూతులెవెల్ ఏజెంట్లు పాత్ర కీలకం..



**. సత్తుపల్లి జూలై 28 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోఅర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయాలని, సర్ గడువు ముగిచేలోపు నూటికి నూరు శాతం ఓటర్లను నమోదు చేయాలని బూతు లెవెల్ ఏజెంట్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు కోరారు. సత్తుపల్లి లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్లోమంగళవారం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన బూతు లెవెల్ ఏజెంట్ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పై విధంగా అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో నూటికి నూరు శాతం నమోదు గాను ఇంకా 23 వేల ఓట్లు మాత్రమే తేడా ఉందని, ప్రతి వ్యక్తి ఓటర్ గా నమోదు కాకపోతే ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు నిలిచిపోతాయని ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని బిఎల్ఏ లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఓటర్ల నమోదు విషయంలో జిల్లాలో రెండవ స్థానంలో ఉన్నామని కొంచెం కష్టపడితే మొదటి స్థానంలో వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా బూతు లెవెల్ ఏజెంట్లకు సూచించారు. నూరు శాతం పూర్తి చేసిన బిఎల్ఏలకు రాజీవ్ గాంధీతో ఫోటో దిగే అవకాశం కల్పిస్తున్నందున ఈ అవకాశం మన నియోజకవర్గంలోని బిఎల్ఏలకు రావాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. సర్ ప్రోగ్రాం విజయవంతం కావడానికి ప్రతి ఒక్క బూతు లెవల్ ఏజెంట్ కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కోరారు. ఇందిరమ్మ పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలు వద్దకు బూతు లెవల్ ఏజెంట్లు తీసుకెళ్లాలని డిసిసి అధ్యక్షులుసత్యనారాయణ కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఆది నుంచి కష్టపడి పనిచేసే వారికే పదవులు ఇవ్వాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ దెబ్బతింటుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ కన్వీనర్ గోపిశెట్టి రాఘవేంద్రరావు, నియోజకవర్గ ఇన్చార్జి డి రవీంద్ర, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, డిసిసి ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, సత్తుపల్లి, ఏంసూరు, మండల పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమలపాషా, పింగళి శామ్యూల్, పలువురు కౌన్సిలర్స్, నియోజకవర్గంలోని గ్రామ సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

# పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి

**కారేపల్లి జూలై 28 ప్రభాతవార్త**

వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా పంచాయితీలో ప్రధాన రహదారి మార్గాల మరమ్మత్తులతోపాటు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించామని అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోమంగళవారం డ్రై డే సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి పర్యవేక్షణలో వైద్య గ్రామపంచాయతీ సిబ్బందిపారిశుధ్య పనులతో పాటు మురికి నీరు ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన రహదారి మార్గాలపై వరద నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు .. గ్రామస్తులు ఇళ్లలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న పనులకు ప్రజల సహకారం ఉండాల న్నారు. వర్షాకాలం వచ్చిందంటే రహదారుల ప్రక్కన వరదనీరు ఆగిపోవడంతో ఇబ్బందికరంగా మారేది అన్నారు. వరద నీరు తొలగించడమే కాకుండా మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అంతర్ రహదారులకు సీసీ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఓపీ నిర్వహణకు ప్రామాణిక విధానాలు తప్పనిసరిగా అమలు చేయాలి**

**ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఖాళీల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి**

**ఆసుపత్రి నిర్వహణ, వైద్య సేవలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం వైద్య విభాగం,జూలై 28(ప్రభాత వార్త)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి సంరక్షణ (పేషెంట్ కేర్)కు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆసుపత్రి నిర్వహణలో సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సమావేశ మందిరంలో వైద్య అధికారులతో ఆసుపత్రి నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, వైద్య సేవల నాణ్యత, పేషెంట్ కేర్ అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ నిర్వహణకు అవసరమైన ప్రామాణిక విధానాలు (ఎస్ఓపీ) తప్పని సరిగా అమలు చేయాలని ఆదేశించారు. రోగుల అవసరాలకు అనుగుణంగా మందులు, ఇతర వైద్య సామగ్రిని నిరంతరం అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు ఏ మందునూ ప్రైవేటుగా కొనుగోలు చేయాలని సూచించకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో రోగి సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న సమస్యలను మళ్లీ తలెత్తకుండా శాశ్వతంగా పరిష్కరించాలని సూచించారు. పార్కింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల ఖాళీలపై ప్రత్యేక నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ అనుమతి లభించిన పోస్టులను ఔట్‌సోర్సింగ్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని, దరఖాస్తులు రాకపోతే వైద్యులు తమ వృత్తిపరమైన పరిచయాలు, స్నేహితుల వర్గం, నెట్‌వర్క్‌ను వినియోగించి అర్హులైన అభ్యర్థులను తీసుకువచ్చి పోస్టులు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన పోస్టులు భర్తీ కాకపోవడం మన వైఫల్యంగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. వైద్యులు కేవలం వైద్య సేవలకే పరిమితం కాకుండా సమర్థవంతమైన పరిపాలకులుగా కూడా వ్యవహరించాలని, సమస్యలను గుర్తించడమే కాకుండా పరిష్కారాలను సృష్టించే దిశగా పనిచేయాలని సూచించారు. తన గత సేవాకాలంలో వైద్యులు తమ నెట్‌వర్క్ ద్వారా హనుమకొండ నుంచి ములుగు వరకు వైద్యులను తీసుకువచ్చి సేవలు అందించిన అనుభవాన్ని వివరించారు. ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో మొత్తం ఎన్ని ఖాళీలు ఉన్నాయో, వాటిలో ఎన్ని పోస్టులకు ఔట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేసేందుకు అనుమతి లభించిందో, ఎన్ని పోస్టులకు అనుమతి లేదో, అనుమతి ఉన్నప్పటికీ ఎందుకు భర్తీ కాలేదో పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇదే నివేదికలో పారామెడికల్ సిబ్బంది ఖాళీల వివరాలను కూడా చేర్చి, అన్ని ఖాళీల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సూచించారు. ఆసుపత్రి భద్రతను మరింత బలోపేతం చేసేందుకు 8 లక్షలతో మంజూరు చేసిన భద్రతా పనులను వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాలని, ఆస్పత్రిలో మంజూరైన నిధులతో పూర్తి స్థాయిలో పనులు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డు, ప్రతి గదిని పరిశీలించి పైకప్పుల లీకేజీలు సహా అవసరమైన మరమ్మతులను అంచనా వేసి, రోగి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టాల్సిన సివిల్ పనుల ప్రతిపాదనలు అంచనాలతో సహా ఆగస్టు 10వ తేదీలోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సామగ్రి కొనుగోళ్ల కోసం సరఫరాదారుల ఎంపానెల్‌మెంట్‌ను పారదర్శకంగా నిర్వహించాలని, అవసరమైన వస్తువులు, ధరలు, ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించిన పూర్తి రికార్డులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ నిధులను అత్యంత బాధ్యతా యుతంగా, సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. ఆసుపత్రి భద్రతా సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అవసరమైతే పోలీసు శాఖ సహకారం తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆసుపత్రిలోని ఓపీ విభాగం, వార్డులు, ఐసీయూ, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ప్రభుత్వ మెడికల్ కళాశాల పర్యవేక్షకులు డా. డా. రాజేశ్వర రావు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యాధికారులు, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఇంట్లో రెండుసార్లు ఆరిపోయిన చిరునవ్వులు..!



**14 ఏళ్ల క్రితం కవల సోదరి... ఇప్పుడు వైదిక మృతి**

**చివరి చూపు కోసం పాఠశాల ఎదుట ఎదురుచూసిన సహచర విద్యార్థులు**

**కన్నీటి సంద్రంగా మారిన ఎదులాపురం..**

**తల్లిదండ్రుల విషాదం అందరినీ కదిలించింది**



ప్రభాతవార్త, ఖమ్మం రూరల్,

ఒక కుటుంబాన్ని వరుస విషాదాలు ఎంతలా ఛిన్నాభిన్నం చేస్తాయో ఎదులాపురంలో చోటుచేసుకున్న ఘటన హృదయాలను కలచివేసింది. 14 ఏళ్ల క్రితం కవల కుమార్తెల్లో ఒకరిని కోల్పోయిన తల్లిదండ్రులు.. ఇప్పుడు అదే వ్యాధితో మరో కుమార్తెను కూడా కోల్పోవడంతో ఆ ఇంట్లో మరోసారి విషాదం అలుముకుంది. ఆ చిన్నారి మరణం కుటుంబాన్నే కాదు.. బంధువులను, పొరుగువారిని, పాఠశాల విద్యార్థులను సైతం కన్నీటి పర్యంతం చేసింది.

ఎదులాపురం మున్సిపాలిటీ 28వ వార్డుకు చెందిన రంగిశెట్టి ఉదయ్–స్రవంతి దంపతులకు 14 ఏళ్ల క్రితం కవల ఆడపిల్లలు జన్మించారు. పుట్టుకతోనే పేగులకు సంబంధించిన అరుదైన సమస్యతో బాధపడుతున్న వారిలో ఒక చిన్నారి శిశువయసులోనే మృతి చెందింది. మరో చిన్నారి వైదిక కూడా అదే ఆరోగ్య సమస్యతో బాధపడుతూ వచ్చింది. అయితే కుమార్తెను కాపాడుకోవాలనే ఆశతో తల్లిదండ్రులు ఎన్నో ఆసుపత్రుల చుట్టూ తిరిగి చికిత్సలు అందించారు. ఎన్నో కష్టాలను భరిస్తూ 14 ఏళ్ల పాటు ఆమెను జాగ్రత్తగా చూసుకున్నారు. అయినప్పటికీ చికిత్స పొందుతూ వైదిక కూడా తుదిశ్వాస విడవడంతో ఆ కుటుంబంలో మరోసారి విషాదం నెలకొంది.

**సహచరుల కన్నీటి వీడ్కోలు...**

ఎదులాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వైదిక అందరితో కలిసిమెలిసి ఉండే విద్యార్థిని. ఆమె మరణవార్త తెలిసిన నాటి నుంచే సహచర విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అంతిమయాత్ర పాఠశాల సమీపం గుండా వెళ్తుందనే సమాచారం అందడంతో విద్యార్థులు, కొందరు ఉపాధ్యాయులు సాయంత్రం వరకు అక్కడే వేచి చూశారు. అంతిమయాత్ర వాహనం కనిపించగానే విద్యార్థులు పరుగెత్తుకుంటూ వెళ్లి తమ స్నేహితురాలికి చివరిసారి నివాళులర్పించారు. వైదిక ముఖాన్ని చివరిసారి చూసిన క్షణంలో పలువురు విద్యార్థులు బోరున విలపించారు. ఆ దృశ్యాన్ని చూసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు సైతం భావోద్వేగానికి గురయ్యారు. పాఠశాల ప్రాంగణం కాసేపు శోకసంద్రంగా మారింది.

**విధి మరోసారి అదే కుటుంబాన్ని పరీక్షించింది....**

ఒకే ఆరోగ్య సమస్యతో ఇద్దరు కుమార్తెలను కోల్పోయిన రంగిశెట్టి ఉదయ్–స్రవంతి దంపతుల ఆవేదన స్థానికులను కంటతడి పెట్టించింది. మొదటి సంతానం మరణించినప్పుడు అనుభవించిన వేదనను కాలం కొంత మేర మరిచి పోయేలా చేసిన వైదిక... ఇప్పుడు ఆమె కూడా లేకపోవడంతో ఆ ఇంట్లో నిశ్శబ్దం నెలకొంది. బంధువులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పారు.

**స్నేహం చివరి క్షణం వరకు...**

ప్రతి రోజు కలిసి చదివిన స్నేహితురాలు ఇక తిరిగి రాదనే నిజాన్ని జీర్ణించుకోలేక వైదిక సహచర విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు. "ఒక్కసారి అయినా చూసుకోవాలి" అనే తపనతో గంటల తరబడి పాఠశాల వద్ద వేచి ఉండడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది. చివరిసారి స్నేహితురాలికి వీడ్కోలు పలికిన ఆ దృశ్యం చూసినవారి హృదయాలను కదిలించింది.

# అటవీ-రెవెన్యూ జాయింట్ సర్వే వేగవంతం చేయాలి

**గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**అధికారులను ఆదేసించిన కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, జూలై 28 ప్రభాతవార్త:



జిల్లాలో అటవీ–రెవెన్యూ శాఖలకు సంబంధించిన భూ సమస్యలను కేటగిరీల వారీగా గుర్తించి, అత్యవసర అంశాలను జాయింట్ సర్వే ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నాగుపల్లి, లచ్చగూడెం, పాల్వంచ, ఉప్పుసాక, కరకగూడెం ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో బోర్‌వెల్లు, రహదారులు, తాగునీరు, విద్యుత్, వైద్య, విద్యా సదుపాయాలకు అవసరమైన అటవీ అనుమతులను అత్యంత ప్రాధాన్యంతో మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో తాగునీటి పథకాలకు సంబంధించిన అనుమతులను అత్యవసరంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. పోడు భూముల విషయంలో కొత్తగా అడవుల నరికివేతను అరికట్టాలని, దీర్ఘకాలంగా సాగు చేస్తున్న గిరిజన రైతుల సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. సింగరేణి ఓపెన్‌కాస్ట్ విస్తరణకు సంబంధించిన అటవీ అనుమతులను కూడా వేగవంతం చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... వన్యప్రాణుల వేట, గంజాయి సాగుపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో 4.10 లక్షల ఎకరాల అటవీ విస్తీర్ణం ఉందని, పెండింగ్‌లో ఉన్న 860 ఆర్‌వోఎఫ్‌ఆర్ దరఖాస్తులను చట్టబద్ధంగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీఓ రాహుల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవకు... ప్రతిష్టాత్మక నంది అవార్డు

## దండు సారయ్య సేవకు... లెజెండ్జ్ సంస్థ అత్యున్నత పురస్కారం

**ఇల్లందు, జులై 28 ,ప్రభాతవార్త:**

ప్రజా సేవను పదవిగా కాకుండా బాధ్యతగా భావిస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఇల్లందు పట్టణ కౌన్సిలర్ దండు సారయ్యకు ప్రతిష్టాత్మక "నంది అవార్డు" లభించడం పట్ల పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమాజ సేవలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన లెజెండ్జ్ సోషల్ సర్వీసెస్ సంస్థ అత్యున్నత గౌరవంగా నంది అవార్డును ప్రదానం చేసింది. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న దండు సారయ్యకు ఈ పురస్కారం రావడం ఇల్లందు పట్టణానికే గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.- లెజెండరీ దండు సారయ్య సేవకు... లెజెండ్జ్ సంస్థ అత్యున్నత పురస్కారంసామాజిక సేవలో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తించి సత్కరించే లక్ష్యంతో పనిచేస్తున్న లెజెండ్జ్ సోషల్ సర్వీసెస్ సంస్థ, ప్రజా సేవలో దండు సారయ్య అందించిన సేవలను పరిగణనలోకి తీసుకుని ప్రతిష్టాత్మక నంది అవార్డుకు ఎంపిక చేసింది. పేదలు, నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం





ద్వారా ఆయన ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. సేవకు ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా ముందుకు సాగుతున్న ఆయన సేవలను గుర్తించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.- సమాజ సేవకుడిగా.. ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా "దండు"గా పెరుగుతున్న అభిమానంప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, పరిష్కారానికి కృషి చేయడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం దండు సారయ్య ప్రత్యేకతగా మారింది. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహం, సామాజిక కార్యక్రమాలకు చేయూత, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి కార్యక్రమాల ద్వారా ఆయన ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. "సేవే శ్వాస... సేవే జీవితం" అనే భావనతో ఆయన ముందుకు సాగుతున్న తీరు యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.- నంది అవార్డు గ్రహీత సారయ్యకు అభినందనలు వెల్లునంది అవార్డు అందుకున్న సందర్భంగా దండు సారయ్యకు పట్టణ ప్రజలు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి గుర్తింపులు సమాజ సేవలో మరింత ముందుకు సాగేలా ప్రేరణ కలిగిస్తాయని వారు పేర్కొన్నారు. అవార్డు అందుకోవడం తన వ్యక్తిగత గౌరవం కాదని, తనను ఆదరిస్తున్న ప్రజల ప్రేమకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని దండు సారయ్య పేర్కొన్నట్లు తెలిసింది. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారం, పేదల సంక్షేమం, సమాజ అభ్యున్నతే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. సమాజంలో సేవా భావంతో పనిచేసే వ్యక్తులను గుర్తించి సత్కరించడం ద్వారా మరెందరో సేవా మార్గంలో నడిచేందుకు ప్రేరణ లభిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దండు సారయ్యకు లభించిన ఈ ప్రతిష్టాత్మక నంది అవార్డు ఆయన సేవలకు మరో మైలురాయిగా నిలిచిందని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల సమస్యలపై గళం విప్పిన బీఆర్ఎస్ నాయకులు.

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 28:**

రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత, వ్యవసాయ సమస్యలపై అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గళం విప్పారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు యూరియా సకాలంలో అందేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో యూరియా కొరత తీవ్రంగా ఏర్పడిందని ఆయన విమర్శించారు. యాప్ ద్వారా యూరియా పంపిణీ చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, దుకాణాల్లోనే స్టాక్ లేకపోతే యాప్ ద్వారా ఎలా అందుతుందని ప్రశ్నించారు. అలాగే డీఏపీ, 20:20 సహా అవసరమైన ఎరువులు రైతులకు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వ్యాపారుల దుకాణాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొంతమంది ప్రైవేట్



వ్యాపారులు డీఏపీ కొనుగోలుతో పాటు ఇతర ఉత్పత్తులను కూడా బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగా లేక ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యూరియా, డీఏపీ, 20:20 వంటి రకాల ఎరువులను రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాలు స్పందించకపోతే మండలంలోని వ్యవసాయ కార్యాలయాల వద్ద రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, కందుల కృష్ణార్జునరావు, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సూదిరెడ్డి గోపిరెడ్డి, వెన్న అశోక్ కుమార్, మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, నెల్లిపాక సర్పంచ్ ముంద్రు రామకృష్ణ, కళ్యాణపురం ఉపసర్పంచ్ చల్లా రాజేష్, నజీర్ సోను, చెట్టిపల్లి శేఖర్, మురికిపూడి అశోక్, పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పని వేళల్లోనే ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రికి తాళం

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రిని బీజేపీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వ నిర్దేశించిన పని వేళల్లోనే ఆస్పత్రి మూసివేసి ఉండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలందించాల్సిన ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రి పని వేళల్లోనే తాళం వేసి ఉండటం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రైతులు, పశుపాలకులు పశువులకు వైద్య సేవలు ఎలా పొందాలని, ఎవరిని సంప్రదించాలని ప్రశ్నించారు. ఆస్పత్రి వద్ద విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది పేర్లు, సంప్రదింపు నంబర్లు, అత్యవసర సేవల కోసం కాల్ చేయాల్సిన ఫోన్ నంబర్లు, పని వేళల వివరాలు వంటి కనీస సమాచారాన్ని కూడా ప్రదర్శించకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని విమర్శించారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు వెంటనే ఈ ఘటనపై విచారణ చేపట్టి, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని బైకాని మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రుల్లో పని వేళలు, విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలు, అత్యవసర సంప్రదింపు నంబర్లను స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మణుగూరులో డాగ్ స్క్వాడ్ బృందం విస్తృత తనిఖీలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28:**



మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల పరిసరాలు, పాన్ షాపుల్లో మంగళవారం డాగ్ స్క్వాడ్ బృందం ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. కొత్తగూడెం హెడ్‌క్వార్టర్స్ నుండి వచ్చిన డాగ్ స్క్వాడ్‌తో కలసి స్థానిక పోలీసులు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కదలికలపై ఈ సోదాలు చేపట్టారు. అయితే ఈ తనిఖీల్లో ఎటువంటి నిషేధిత మాదక పదార్థాలు లభించలేదని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వ్యాపారులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించిన పోలీసులు... గంజాయి విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ప్రాంతంలో ఏమైనా అనుమానాస్పద పదార్థాలు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది మణుగూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన ఎంపిడిఓ



**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 28:**

మల్లెలమడుగు గ్రామపంచాయతీ లో సర్పంచ్ మచ్చా నరసింహారావు ఆధ్వర్యంలో గ్రామం లో సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికి తిరిగి అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని, బయట తినుబండారాలు తినకూడదని వేడి ఆహారం మాత్రమే తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీపీఎస్ స్కూల్ సందర్శించి ప్రీ ప్రైమరీ స్కూల్ నూతనంగా ఏర్పాటైన నేపథ్యంలో వివరాలను తెలుసుకున్నారు మధ్యాహ్నం భోజనం పరిశీలించి పరిశుభ్రంగా ఉండాలని మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని ప్రధానోపాధ్యాయులు కి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అమృత, ఆశా వర్కర్ లక్ష్మి, పాఠశాల ప్రధానాపోద్యయురాలు విమల తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఏ లతో దయానంద్ సమీక్ష..



**తల్లాడ జులై 28 :ప్రభాతవార్త**

సర్ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా కుర్నవల్లి బిఎల్ఏ లతో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమై దయ నందు తో సమావేశం అయ్యారు మండలంలో బి ఎల్ ఏ లు తమ పాత్ర సమర్థవంతంగా నిర్వర్తించారని గుర్తు చేశారు ఈ మేరకు సమావేశంలో మండల అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి రాయల రాము తుమ్మలపల్లి రమేష్ ఆన్నెం కోటిరెడ్డి పోతురాజు కోటయ్య సత్యనారాయణ రెడ్డి కృష్ణ పాల్గొన్నారు

# సత్తుపల్లిలో పర్యటించిన బిజెపి నేత పొంగులేటి

## ఫుడ్ పార్కు, సైలోబంకర్ పై కేంద్రం దృష్టికి తీసుకెళ్తా.... దేశంలో కాంగ్రెస్ ద్వంద వైఖరి... రాష్ట్రంలో అమలు కాని కాంగ్రెస్ హామీలు.. . బిజెపి జాతీయ నేత పొంగులేటి...



. సత్తుపల్లి జూలై 28 ప్రభాతవార్త

బిజెపి జాతీయ నేత తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల కో ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి సత్తుపల్లి మండలంలో మంగళవారం పర్యటించి బుగ్గపాడు ఫుడ్ పార్కు, కిష్టారం గ్రామంలోని సైలోబంకర్ ను ఆయన పరిశీలించారు. సైలో బంకర వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే ఈ విషయం ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి కూడా తీసుకెళ్తానని పొంగులేటి హామీ ఇచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు దేశంలో ప్రతిష్టాత్మకంగా సాగే సర్ ఓటర్ లిస్ట్ క్లీనింగ్ ప్రోగ్రాం పగడ్బందీగా నడుస్తుందని ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి అవలంబిస్తుందని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఒక తీరు, బిజెపి పాలిత రాష్ట్రాల్లో మరో తీరుగా ఆ పార్టీ వ్యవహరిస్తుందని ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారని పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత వైపు నడుస్తుంటే అది నచ్చని కాంగ్రెస్ ప్రజలను రెచ్చగొట్టే పనికి పూనుకొందని, నక్సలైజం ,టెర్రరిజం, వంటి అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తుందని పొంగులేటి పేర్కొన్నారు. జోడోయాత్ర పేరుతో నిత్యం అట్టుడికే కాశ్మీర్లో రాహుల్ గాంధీ జండా లేపాడు అంటే అది బిజెపి పుణ్యమేనని ఈ సందర్భంగా పొంగులేటి గుర్తు చేశారు. సత్తుపల్లి మండలం బొగ్గపాడు ఫుడ్ పార్క్ భూములు అమ్మకంపై కేంద్రం విజిలెన్స్ విచారణకు వస్తుందని ఈ విషయమై కేంద్ర మంత్రి చిరాకు బసవన్కు ఈ పార్క్ వివరాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. కృష్ణాజిల్లా మొగల్రాజపురం లో చిన్న అపార్ట్మెంట్లో కార్యకలాపాలు నడుపుతూ కేవలం 22 కోట్ల టర్నోవర్ చూపించే దీపక్ నెక్స్ట్ జన్ కంపెనీ ఈపెద్ద డీల్ ఎలా కుదుర్చుకుందానే పొంగులేటి అనుమానం వ్యక్తం చేశారు. ఆక్వా పరిశ్రమ ద్వారా ఎంతమంది రైతులకుఉపయోగపడతారు ,ఎంతమందికి ఉద్యోగాలు ఇస్తారు ఎన్ని కోట్లు టర్నఅవర్ తో పరిశ్రమను నడుపుతారు అనే శ్వేతపత్రం విడుదల చేయాలని పొంగులేటి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారం వచ్చిన తర్వాత పూర్తిగా మర్చిపోయిందని, నిరుద్యోగులకు 4000 ఇస్తానని హామీ ఏమైందని, కాలేజీల్లో ఫీజు రియంబర్స్మెంట్ పేరుతో పేరుకుపోయిన లక్షల రూపాయలు బకాయిలు ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని, రైతు రుణమాఫీ అటుకెక్కిందని, ఆయన ఎద్దేవా చేశారు. రోజుకో కొత్త హామీ, పూటకో ప్రకటనతో రాష్ట్ర ప్రజలను గారడీలో ఉంచుతున్నట్లు పొంగులేటి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎయిర్పోర్టు, రోడ్లు ,రైల్వే నెట్వర్కు, సన్నబియ్యం ,పరిశ్రమల, తదితర అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్రం 4 లక్షల కోట్లు ఇచ్చిందని అయినా దేశ ప్రధానికి కృతజ్ఞతలు చెప్పాలని ఆలోచన తెలంగాణ కాంగ్రెస్ నాయకుల్లో ఏ ఒక్కరిలో లేకపోగా కేంద్ర ప్రభుత్వంపై గుడ్డకాల్చి మేదేస్తుంటే బిజెపి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని పొంగులేటి సుధాకర్రెడ్డిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఈవి రమేష్, ఆ పార్టీ నాయకులు విజయరాజు, వీరంరాజు, మున్నా, మిశ్రా, నాయుడు రాఘవరావు, సాలి శివ, బానోతు విజయ్, ప్రభాకర్ రెడ్డి ,పాలకొల్లు శ్రీనివాసరావు, ప్రదీప్, నల్లగట్ల నానీ, జొన్నల గడ్డ నరేష్, దంత వైద్యులు డాక్టర్ నూతల కంటి పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి మోనిక, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

నల్లబెల్లి, జులై 28, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల ప్రాథమిక సహకార సంఘంలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్త శారదకు స్థానిక పోస్ట్ ఆఫీస్లో వినతి పత్రాన్ని రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించినట్లు దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత పరికి. రత్నం. మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇటీవల విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆ స్థానంలో ప్రభుత్వం ఈ రెండు పోస్టులను వెంటనే భర్తీ చేపట్టకపోవడంతో ఖాళీగా ఉన్నాయని దీంతో అటు రైతులకు ఇటు



మిగతా సిబ్బందికి ఇబ్బంది కలుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు పోస్టులలో ఒకటి ఎస్సీ పురుషుడు మరొకటి బీసీ పురుషుడు ఖాళీగా ఉన్నాయని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని రైతులు పంట రుణాలు పొంది ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవలసిన అవసరం ఉంది సంవత్సరంలోపు రెన్యువల్ చేసుకోకపోయినట్లయితే ఏడు శాతం నుండి 14 వరకు వడ్డీ పడుతుందని దీంతో రైతులకు అధిక భారం పడుతుందన్నారు. ఈ సహకార సంఘంలో సిబ్బంది తక్కువ ఉండటం వల్ల రుణాలకు సంబంధించిన వసూళ్లు ఆగిపోవడం జరిగిందని దీంతో పంట రుణాలు పొందిన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఖాళీగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరతగతిన భర్తీ చేయాలని వారు కోరారు. అనంతరం రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాన్ని పంపించినట్లు వారు పేర్కొన్నారు.

# భారీ వర్షాలకు రోడ్డుపై పడిన చెట్ల తొలగింపు

## ఒక్కసారిగా వచ్చిన గాలి పెద్ద ఎత్తున పడిన చెట్లు.

మంగపేట జులై28, ప్రభాతవార్త.

మంగపేట-కోమటిపల్లి ప్రధాన రహదారిపై చెట్టు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాంగ్రెస్ నాయకుల చొరవతో రాకపోకలకు అంతరాయం తొలగించారు. మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మంగపేట మండలంలో కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా మంగపేట- కోమటిపల్లి ప్రధాన రహదారిపై చెట్లు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. జెసిబి సహాయంతో రోడ్డుపై పడిన చెట్టును పక్కకు తొలగించి, రోడ్డును క్లియర్ చేసి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

# పెద్ది ఆరోగ్యం కుదుటపడాలని పూజలు హోమాలు



నల్లబెల్లి, జులై 28, ప్రభాతవార్త

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారుడు పెద్ద సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో అస్వస్థకు గురికాగా మండలంలోని అన్ని గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా అభిమానులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పూజలు హోమాలు యజ్ఞాలు నిర్వహిస్తున్నారు, మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం బాగుండాలని దీర్ఘాయిష్మో కోలుకోవాలని వారి కుటుంబం అంతా క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం తోపాటు రుద్రాభిషేకం, రుద్ర హోమ సంపూటిత మహా మృత్యుంజయ హోమాన్ని నిర్వహించారు. స్థానిక సీతారామచంద్రస్వామి ఆలయంలో పెద్ది ఆరోగ్యం త్వరగా కుదుటపడి మళ్లీ జనాల్లోకి వచ్చి ప్రజాసేవకు అంకితం కావాలని కోరుతూ స్థానికులు పూజలు నిర్వహించారు. గ్రామ గ్రామాన ఆంజనేయస్వామి దేవాలయాల్లో 108 బిందెల జల అభిషేకం తోపాటు ఆంజనేయస్వామికి చందనం వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ది అభిమానులు బీఆర్ఎస్ శ్రేణులు, రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతూ పెద్ద సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం కుదుటపడాలని కోరారు. ఈ క్రతువులో స్థానిక పురోహితులు పెందోట మురళీమోహన్ ఆచారి మియాపురం కరుణాకరాచార్యులు ఆసం సుదర్శనాచార్యులు పొనుగోటి రాజేశ్వర చార్యులు రవీంద్ర చార్యులు. అనిల్ శాస్త్రి, మురళీ మోహనాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

**-దళిత సంఘాల ఆధ్వర్యంలో.....**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో అనారోగ్యం పాలు కావడంతో గత మూడు రోజులుగా చికిత్స పొందుతున్నారు. పెద్ది త్వరగా కోలుకోవడం తోపాటు సంపూర్ణ ఆరోగ్యంతో మళ్ళీ ప్రజాసేవకు అంకితం కావాలని కోరుతూ స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత పరికి రత్నం, లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక అర్చకునిచే ఆంజనేయ స్వామి విగ్రహానికి సింధూరాన్ని వేయించారు. పెద్ది త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఉత్సాహాలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 28 ప్రభాతవార్త :

జనగామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ్కుమార్, కళాశాల చైర్మన్ లవ కుమార్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతవిద్యా ఉద్యోగరంగాలలో విజయాలు సాధించి కళాశాలకు మంచిపేరు తీసుకరావాలని ఆకాంక్షించారు, ముఖ్యఅతిథిగా ఆచార్య గాదె సమ్మయ్య హాజరై జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ, కృషి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు ఫార్మసిరంగంలో ఉజ్జ్వలభవిష్యత్తు ఉందని ముఖ్యంగా క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, సాస్, మెడికల్ కోడింగ్, క్వాలిటీ అష్యూరెన్స్, క్వాలిటీ కంట్రోల్, మ్యాను ఫ్యాక్చరింగ్, అనాలసిస్, క్లినికల్ ట్రయల్ విభాగములలో గవర్నమెంట్ ఫార్మసిస్టు అనలిస్టు, డ్రగ్ ఇన్స్పెక్టర్, పాలిటెక్నిక్ లెక్చరర్గా అవకాశాలు పొందవచ్చుఅన్నారు.

# నిలకడగా కేయూ వీ సీ ఆరోగ్యం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 28 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి ఈనెల 27 (సోమవారం) సాయంత్రం ఆఫీస్లో కొంత అసౌకర్యానికి గురికావటంతో కాంపస్లోని హెల్త్ సెంటర్ లో అందుబాటులో ఉన్న డాక్టర్ కే.బుచ్చిరెడ్డి ప్రాథమిక పరిక్షలు నిర్వహించగా రక్తపోటు, ఈ.సి.జిలో కొంత హెచ్చు తగ్గులు ఉండటంతో నగరంలోని రోహిణి హాస్పిటల్ లో పర్యవేక్షణలో ఉంచి, మరిన్ని పరిక్షలు నిర్వహించి, పరిక్షల రిపోర్ట్ప్రకారం, వైద్యులు సూచనలతో అంజియోగ్రం నిర్వహించి, స్టంట్ వేసినట్టు, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించినట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం తెలిపారు.